
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 2, నవంబర్ 2024 16 పేజీలు

## సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



16లో.. జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

# పోలీసుల్లో ఉత్తేజాన్ని నింపిన అవార్డు



**సమత కేసును చేధించిన పోలీసుకు రివార్డు**

హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త : నిర్మల్ జిల్లాకు చెందిన సమత లింగాపూర్ మండలం ఎల్లాపాకం గ్రామం. ఆమె చిన్నచిన్న వస్తువులు వ్యాపారం చేస్తుండేది. వ్యాపారం ముగించుకొని తిరిగి ఇంటికి ప్రయాణిస్తున్న నేపథ్యంలో సమతపై అత్యాచారం సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా ప్రకంపనలు నెలకొన్నాయి. అట్టి సంఘటన చేధించి దుండగులను పట్టుకొని వారికి ఉరి శిక్ష పడడానికి ప్రత్యేక కారకులైన పోలీసు వ్యవస్థకు రివార్డు రావడం హర్షించదగ్గ విషయం. అందులో ముఖ్య పోలీస్ అధికారి ఇప్పటి వరంగల్ ఇంటెలిజెన్స్ డీఎస్పీ ఎ.సత్యనారాయణకు కేంద్రీయ మంత్రి దక్షిత్ పాఠక్ 2024 అవార్డు రావడం ప్రశంసనీయం. ఈ అవార్డు రావడం పోలీసు వర్గాల్లో నూతనుత్తేజాన్ని నెలకొల్పింది.వంద మంది దోషులు తప్పించుకున్నా తప్పు కాదు కానీ ఒక్క నిర్ధోషికి శిక్ష పడవద్దనే సామెతను నిజం చేసిన పోలీసు వర్గాలకు తెలంగాణ వ్యాప్తంగా ప్రశంసలు నెలకొన్నాయి. అట్టి అధికారులకు నేడు భారత ప్రభుత్వం అవార్డు ప్రకటించడం ఆనందదాయకమని సంబంధిత పోలీసు శాఖ అధికారులు అంటున్నారు.

2వ పేజీలో...



8 లో..

# నింగినంటిన దీపావళి..

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబురాలు**
**చెడుపై మంచి సాధించిన విజయం**
**ఇండ్లల్లో విద్యుత్ దీపాల అలంకరణ**
**పటాకులు పేల్చి, మిఠాయిలు పంపిణీ**
**లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు**

పరకాల, ప్రభాతవార్త : దీపావళి సంబురాలను డివిజన్ వ్యాప్తంగా గురు, శుక్రవారం ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సూచికగా, మహిళా శక్తికి ప్రతిరూపంగా, అజ్ఞానమనే చీకటిని పారద్రోలి విజ్ఞానాన్ని ప్రసాధించాలని, సిరి సంపదలు కలగాలని కోరుకుంటూ ప్రజలు ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో దీపావళిని పురస్కరించుకుని పండగ సందర్భంగా ఇండ్లు, వాణిజ్య, వ్యాపార సముదాయాలను విద్యుత్ దీపాలతో, బంతి పూలతో అలంకరించి లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేశారు.

# అత్యంత శక్తివంతమైన మహిళ ఇందిరాగాంధీ



16లో..

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
**రేగొండలో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు**

రేగొండ, ప్రభాతవార్త : దేశంలో అత్యంత శక్తివంతమైన మహిళ ఇందిరా గాంధీ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 40వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన దర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ సమీపంలో భూపాలపల్లి ప్రధాన రహదారి పక్కన ఉన్న ఇందిరాగాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.

# పోలీసుల్లో ఉత్తేజాన్ని నింపిన అవార్డు

మొదటిపేజీ తరువాయి

ఆనాడు సంఘటన చేధించడానికి పోలీసులు శ్రమించిన తీరును ఇప్పుడు పోలీసు వర్గాల్లో చర్చ నడుస్తున్నది. ఆ రోజు సంఘటన జరిగిన జిల్లా ఎస్పీగా మల్లారెడ్డి కేసు చేధించిన పోలీసులకు రివార్డు ఇప్పిస్తానని ప్రకటించడం జరిగింది. అక్కడ పని చేస్తున్న డీఎస్పీ సత్యనారాయణ, సీఐ జువ్వజి సురేష్, ఎస్సైలు తిరుపతి, వెంకటేష్, విష్ణువర్ధన్‌లు ఎంతో కృషి చేసిన తిదపనే ముద్దాయిలకు సరైన శిక్ష పడడానికి వీరి పాత్ర ఉంది.

**ఆఫీసర్లకు ప్రశంసలతోనే ఉత్సాహం...**

ఏ అధికారి అయినా నిస్వార్థంగా సమాజంలో జరుగుతున్న చెదును అంతమొందించడానికి తను పడ్డ కష్టానికి ఫలితమే ఇలాంటి అవార్డులు. సమస్య ఎక్కడ ఉన్నా పోలీసు ప్రత్యక్షమై సమస్యను సమూహలంగా పరిష్కరించే వరకు నిద్ర పోదు. నిద్రాహారాలు మాని కుటుంబానికి దూరం ఉండి. తను విధి నిర్వహణ సక్రమంగా చేసి రాష్ట్ర ప్రజల రక్షణే కాకుండా దేశ భద్రతను కాపాడిన వారికి ప్రభుత్వం ఇలాంటి ప్రశంసాపత్రాలు అందజేయడం అవసరం. పోలీసు ఉద్యోగం చేయాలని ప్రతి ఒక్కరికి కళ ఉన్నప్పటికీ అది ఉద్యోగం చేపట్టాక వారి మనస్సాక్షి విధి నిర్వహణ నిర్వహిస్తూ సమాజంకు సేవ చేసే విధిగా భావిస్తే సమతకు జరిగిన ఇలాంటి ఎన్నో సంఘటనలను పోలీసులు చేధించిన కోకొల్లలు.

**అవార్డు కంటే వారికి శిక్ష పడ్డందుకు సంతోషం : సత్యనారాయణ డీఎస్పీ ఇంటెలిజెన్స్**

పోలీసు అధికారిగా తన కర్తవ్యం ఎలాంటి ఒత్తిడిలకు లొంగకుండా అప్పటి మా సహచర ఉద్యోగుల సహకారంతో సమత కేసును కొద్దికాలంలోనే చేధించి కామాంధులకు శిక్ష పడడమే కాకుండా ఉరి శిక్షకు తీర్పు వచ్చే వరకు విశ్రమించకుండా పని చేసినట్లు తెలిపారు. వారికి శిక్ష పడడం సంతోషమే తప్ప అవార్డు వల్ల తనకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చిందని అన్నారు. ఈ అవార్డుతో రాబోయే కాలంలో ఎలాంటి సంఘటనలను అయినా చేధించవచ్చని దృఢసంకల్పాన్ని నింపిందన్నారు.

# ప్రతి విద్యార్థికి ఆంగ్లభాష పరిజ్ఞానం అందేలా చర్యలు





**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**మత్తు పదార్థాల అలవాటుపడిన పిల్లలకు కౌన్సిలింగ్**

**వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**మామిళ్లగూడెం పాఠశాలలో ఆంగ్లం పాఠ్యాంశం బోధిస్తున్న తీరును పరిశీలించి**

**విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, నవంబర్ 01, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఆంగ్ల పరిజ్ఞానం అందేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం మామిళ్లగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు ఆంగ్ల పాఠ్యాంశం బోధిస్తున్న తీరును జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తరగతిగదిలో విద్యార్థినులతో కలసి కూర్చొని పరిశీలించారు. ఆంగ్ల భాష పట్ల భయం అవసరం లేదని, ప్రతిరోజు ఒకరికొకరు కొంతసేపు ఆంగ్లంలో మాట్లాడుకుంటే భాషను సులువుగా నేర్చుకోవచ్చని అన్నారు. కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారిని ఆంగ్లంలో మాట్లాడించి వారిని చైతన్యపరిచారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై, బోధన ప్రమాణాలు, పాఠశాల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ పాఠశాలల విద్యార్థులు ఆంగ్లం సులువుగా అర్థం చేసుకొని మాట్లాడే విధంగా యూకెస్ లెర్న్ స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమాన్ని మన ఖమ్మంజిల్లాలో అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి సైతం ఆంగ్ల పదాలు సరిగ్గా ఉచ్చరించి మాట్లాడే విధంగా బోధించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో 80శాతం కంటే తక్కువగా అటెండెన్స్ ఉన్న విద్యార్థుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హైస్కూల్ చదివే బాలికలకు పీరియడ్స్ టైంలో పాఠశాలకు గైర్హాజరు కాకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. బేస్‌లైన్ పరీక్షను పక్కాగా నిర్వహించి క్రమపద్ధతిలో విద్యార్థుల ప్రమాణాలు పెంచేలా చూడాలన్నారు. పాఠశాలలో పిల్లల, ఉపాధ్యాయుల హాజరు, నాణ్యమైన భోజనం, పాఠ్యాంశాల బోధన విధానం, తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సాధారణంగా ఉపాధ్యాయులకు బాగా చదివే పిల్లలపై శ్రద్ధ ఉంటుందని మన పాఠశాలల్లో తరగతి గదులలో వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో బాలికల టాయిలెట్ల నిర్వహణపై శ్రద్ధ వహించాలని టాయిలెట్లను రెగ్యులర్‌గా శుభ్రం చేయాలన్నారు. పిల్లలకు చిన్నతనం నుంచి చేతులు కడుక్కునే అలవాటు వచ్చేలా చూడాలన్నారు. పాఠశాలల్లో కొంతమంది విద్యార్థులు మందు, మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లు గుర్తించామని, వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ప్రయత్నించినప్పటికి సఫలీకృతం కాలేదని పాఠశాల హెడ్ మాస్టర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. పాఠశాలకు పిల్లల హాజరు తక్కువగా ఉందని, రెగ్యులర్‌గా పాఠశాలకు వచ్చేలా చూడాలని, పిల్లలను మానిటర్ చేయాలని కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాలకు బానిస పడిన పిల్లలకు వెంటనే కౌన్సిలింగ్ ఇవ్వాలని, ఇది సులువు కానప్పటికి టీచర్లు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. మత్తుకు బానిసైనా విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మన పిల్లలుగా భావించి ఓపికతో పిల్లలను బాగు చేయాలని, వారికి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వివరించాలని, క్రీడలు చదువులో వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలలో డైనింగ్‌హాల్ లేకపోవడం, ప్లేగ్రౌండ్ లేకపోవడంతో ప్రత్యామ్నాయ ప్రదేశానికి ఆలోచన చేయాలన్నారు. పాత డీఆర్డీవో కార్యాలయ భవనాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భవనాల సద్వినియోగం చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ, ఏఎంఓ రవి, పాఠశాల హెచ్‌ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# పిల్లల సంరక్షణకు పక్కా చర్యలు

ఖమ్మం, నవంబర్ 1, ప్రభాతవార్త: పిల్లల సంరక్షణకు పక్కా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అన్నారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో పిల్లల సంరక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి సంబంధించిన అధికారులతో సమీక్షించారు. జిల్లాలో పిల్లల సంరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలను ప్రతి మూడున ఎలలకు ఒకసారి సమీక్షిస్తున్నట్లు గత 3నెలలుగా తీసుకున్న చర్యల వివరాల నివేదికను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ మాట్లాడుతూ జిల్లాలోని విద్యా సంస్థల్లో మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యా సంస్థలో డ్రగ్స్ నిర్మూలన కోసం విద్యాశాఖ, సంక్షేమశాఖ, వైద్యశాఖ, పోలీస్‌శాఖల ఆధ్వర్యంలో యాంటీడ్రగ్ యాక్షన్ కమిటీలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఫోక్సో కేసుల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఫోక్సో కేసుల ఫైలింగ్, వైద్యుల నివేదికల సేకరణ పక్కాగా జరగాలన్నారు. జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు చిన్నారి కార్యక్రమ అమలుపై సర్క్యులర్ జారీ చేయాలని విద్యాశాఖ అధికారికి అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి, కార్మికశాఖ డిప్యూటీ కమీషనర్ కెవిబి.రెడ్డి, స్కోప్‌స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ప్రసాద్,జాగృతి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# జాతి ఐక్యతకు పునాదులు వేసిన వల్లభాయ్ పటేల్

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 1 - ప్రభాతవార్త: జాతి ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ పునాదులు వేశారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా గురువారం ఐడీవోసీ కార్యాలయంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పూలమాలలు వేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... జాతి ఐక్యతపై అధికారులు, సిబ్బందితో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలంతా బేధాభిప్రాయాలను విడిచిపెట్టి జాతీయ ఐక్యత భావంతో మెలగాలని చెప్పారు. దాస్య శృంఖలాలలో చిక్కుకొని సంక్షోభంలో ఉన్న భారత దేశానికి స్వాతంత్ర్యం కావాలని భగత్‌సింగ్ నుంచి మహాత్మాగాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి గొప్ప నాయకులు ఎన్నో ఉద్యమాలు చేశారని అన్నారు. రవి అస్తమించని సామ్రాజ్యాన్ని పారదోలిన గొప్ప మహనీయులు భారత్‌లో ఉన్నారని అన్నారు. స్వాతంత్ర్యం ఇచ్చినట్లు బ్రిటీష్ వారు ప్రకటించినప్పటికీ 500 సంస్థానాలకు అధికారాలు ఇవ్వడంతో ఎన్నో సమస్యలు ఉత్పన్నమయ్యాయని అన్నారు. వందలాది మంది మృత్యువాత పడటంతో ఎంతో చాకచక్యంగా భారత తొలి ఉప ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ వ్యవహరించారన్నారు. సంస్థానాలపై సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని ఉక్కుమనిషిగా సైనిక చర్యలతో జాతి ఐక్యతకు బాటలు వేశారని అన్నారు. ఆయన చూపిన ఐక్యత మార్గంలో భారత్ నడుస్తూ ప్రపంచ దేశాల సరసన ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఏర్పడిందని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో సీపీవో సంజీవరావు, బీసీ సంక్షేమాధికారి ఇందిరా, ఏవో రమాదేవి, డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్‌లు పాల్గొన్నారు.

# తప్పిదాలకు తావులేకుండా పక్కాగా ఇంటింటి సర్వే

**కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**



ఖమ్మం, నవంబర్ 1, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ఈ నెల 6వ తేది నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాగా నిర్వహించేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి నియోజకవర్గ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా నివాస ప్రాంతాల్లో ఇళ్ల జాబితాల రూపకల్పన,త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సర్వేకు కావాల్సిన ఎన్యుమరేటర్ల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సర్వేకు సంబంధించి బ్యాగులు, స్టేషనరీ సామాగ్రి సేకరణ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా పక్కా పరిశీలనతో హౌస్ లిస్టింగ్ చేయాలని, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా మున్సిపల్ పట్టణాల పరిధిలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. సర్వేకోసం ఎన్యుమరేషన్ బ్లాక్‌లోని ప్రతి ఇంటికి క్రమానుగత సంఖ్యను కేటాయించాలని ఇళ్ల జాబితా పక్కాగా రూపొందితే సర్వే సమగ్రంగా చేపట్టబడుతుందని అన్నారు. నిర్దేశిత సర్వేప్రణాళికను అనుసరిస్తూ మూడు రోజుల్లోపు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా డూప్లికేషన్ లేకుండా హౌస్ లిస్టింగ్ చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలను తుచ తప్పకుండా పాటిస్తూ జిల్లాలో సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ఆధ్య జ్యువెలరీ వర్క్‌షాపులో అగ్నిప్రమాదం

*జనగామ టౌన్, నవంబరు 1 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని షాపులలో అగ్నిప్రమాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. జనగామలో కొద్దిరోజుల క్రితం షాపింగ్‌మాల్స్‌లో జరిగిన అగ్నిప్రమాదం సంఘటన మరువకముందే మరో సంఘటన శుక్రవారం జరగడంతో కలకలం నెలకొంది. జనగామలోని పాత బీటు బాజరులోని ఆధ్యాజ్యువెలర్స్ షాపులో మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన వారు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి ఫోన్‌చేయడంతో సకాలంలో జనగామ పోలీసులు, ఫైర్ సిబ్బంది స్పందించి మంటలను ఆర్పివేశారు. ఈసంఘటనలో షాపులోని స్వర్ణకారులు భయాందోళనకు గురయ్యారు. షాపు యజమానులు ఇప్పటికైనా అప్రమత్తంగా ఉండాలని జనగామ పోలీసులు సూచించారు.

## గంజాయి కొనుగోలు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

### -పరారీలో అమ్మే వ్యక్తి

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండలంలోని స్థానిక పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ పులి రమేష్ వివరాలు వెల్లడించారు. వారి కథనం ప్రకారం.. ఎల్కతుర్తి ఎస్సై గోదరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గుంటూర్ పల్లి క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం వెహికల్ చెక్ చేస్తుండగా, రోడ్డు పక్కన కారు, బైక్ పై ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా కనిపించారు. పోలీసులు వారి వద్దకు వెళ్లగా, కారులో ఉన్న దామెర గ్రామానికి చెందిన రొడ్డబోయిన శ్రీధర్ అనే వ్యక్తి పారిపోగా బైక్‌పై ఉన్న యువకుడిని పోలీసులు పట్టుకున్నారు. అతడిని హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంం శంభునిపల్లికి చెందిన ఇరువాల అన్వేష్(22)గా గుర్తించారు. అతడి వద్ద తనిఖీ చేయగా, 100 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైంది. కారులో తనిఖీ చేయగా 100 గ్రాముల గంజాయి కనిపించింది. శ్రీధర్ నుండి గంజాయి కొనుగోలు చేసి రోజూ సేవిస్తున్నట్లు అన్వేష్ అనే వ్యక్తి వెల్లడించారు. కారు, బైకును స్వాధీనం చేసుకున్న పోలీసులు.. అన్వేష్‌ను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెల్లడించారు. గంజాయి విక్రయిస్తున్న దామెర గ్రామానికి చెందిన రొడ్డబోయిన శ్రీధర్ కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. గంజాయి కొనుగోలు చేస్తున్న యువకుడిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై గోదరి రాజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సారంగపాణి, కానిస్టేబుల్ తిరుపతిని సీఐ అభినందించారు. సమావేశంలో కానిస్టేబుల్ బక్కయ్య, రాజు, నిరంజన్, రంజిత్, వలీ, స్వరూప పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ

*పాలకుర్తి, నవంబరు 1 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో అమావాస్య సందర్భంగా పాలకుర్తి మండల ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా అన్నప్రసాద దాతలు మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరు మధు, రామగిరి నాగరాజుల ఆధ్వర్యంలో ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ అమావాస్య రోజు మండలకేంద్రంలో ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యువజన ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు గజ్జి సంతోష్‌కుమార్, ఐవీయఫ్ మండల అధ్యక్షుడు బిజ్జల సోమన్న, అల్లాడి వాసవి తదితరులు పాల్గొన్నారు.




## పండుగపూట తీవ్ర విషాదం

### - రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

*రఘునాథపల్లి, నవంబరు 1 ప్రభాతవార్త :*



పండుగ పూట తీవ్ర విషాదం నెలకొంది. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన రఘునాథపల్లి మండలంలో గురువారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన సంపత్ నారాయణరెడ్డి(52), లింగాలఘణపురం మండలం నవాబుపేట గ్రామానికి చెందిన చారి ప్రస్తుతం జనగామ అంబేద్కర్ నగర్‌లో నివాసం ఉంటున్నాడు. వీరు ఇరువురు బైక్‌పైవెళ్లుతుండగా హైదరాబాద్ -వరంగల్ జాతీయ రహదారిపై రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామ సమీపంలోని క్రాస్‌వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ఇదిలా ఉంటే ప్రమాదానికి కారణమైన వాహనం టోల్‌గేట్ వద్దకు రాకుండా యూటర్న్ తీసుకొని కెమెరాలకు చిక్కకుండా వెళ్లిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. ఘటన స్థలానికి ఎస్ఐ నరేష్‌యాదవ్ చేరుకొని వివరాలు సేకరించి కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా, మృతులు ఇద్దరూ గోవర్ధనగిరిలోని ఓ ఆయిల్ కంపెనీలో సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

## ఇందిరా గాంధీ వర్ధంతి

*బచ్చన్నపేట, నవంబరు 1 ప్రభాతవార్త :*



మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా బచ్చన్నపేట మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, గ్రామపార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, మార్కెట్‌కమిటీ నాయకులు, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, యూత్‌కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి వాలీబాల్‌పోటీలకు ఎంపికైన కొత్తపల్లి ఆశ్రమ విద్యార్థి

### -విద్యార్థి వరుణ్‌తేజ్‌ను అభినందించిన కొత్తపల్లి హెచ్.ఎం.నర్సింహారావు సిబ్బంది

*దుమ్ముగూడెం,ప్రభాతవార్త ::*



దుమ్ముగూడెం మండలంలో కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న వరుణ్‌తేజ అనే విద్యార్థి అండర్ 17లో జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు పాల్గొనేందుకు ఎంపిక అయ్యాడు. కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పూసం వరుణ్‌తేజ అనే విద్యార్థి ఇటీవల జరిగిన అండర్ -17లో జరిగిన వాలీబాల్ పోటీల్లో జిల్లా స్థాయిలో రాణించారు. అతని ప్రతిభను చూసి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేయగా ఇటీవల కరీంనగర్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో ఆ విద్యార్థి ఉత్తమ ప్రతిభను కనపరిచారు. దీంతో నవంబర్ 6,7,8 తేదీలలో తమిళనాడులో జరిగే జాతీయ స్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీలకు పూసం వరుణ్‌తేజ్‌ను అధికారులు ఎంపిక చేశారు. జాతీయ స్థాయిలో ఎంపిక కావడం పట్ల పాఠశాల హెచ్.ఎం పూనెం నర్సింహారావు, పలువురు సిబ్బంది వరుణ్‌తేజను అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా రాణించి కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలకు మంచిపేరును తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం

*సుబేదారి, ప్రభాతవార్త, నవంబరు 01:*



హన్మకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో టీచర్స్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా జీటీఏ (గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్) బలపర్చిన అభ్యర్థి డాక్టర్ దుర్గం రవి పక్షాన గురువారం ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఓటరు నమోదుపై అవగాహన కలిగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ రవి మాట్లాడుతూ మొదటగా అందరికి దీపావళి పండగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వ యాజమాన్య ఆవశ్యకతను తెలిపి టీచర్లు, అధ్యాపకులు వారి పేర్లను నమోదు చేసుకోవాలని ముఖ్యంగా ఎమ్మెల్సీ గా మీ ముందుకు రావాలంటే నా గెలుపుకు మీ సంపూర్ణ సహకారం అందించి మీకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా జీటీఏ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాల్లపెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి పబ్బోజు వీరాచారి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు గుజ్జ వెంకటేశం, ప్రధాన కార్యదర్శి అనిశెట్టి పరమేశ్వర్‌లు పాల్గొన్నారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ దుర్గం రవికి తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వరంగల్, హన్మకొండ జిల్లాల గోపా కమిటీలు, తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరమ్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘాలు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో సంతోషకరమైన అభ్యసనం

### -కాంప్లెక్స్ నోడల్ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు

*దుమ్ముగూడెం,ప్రభాతవార్త ::*

విద్యార్థులకు సంతోషకరమైన అభ్యసనంకావాలంటే తప్పనిసరిగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదవాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని నర్సాపురం కాంప్లెక్స్ నోడల్ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలో వడ్డుగుంపు, రామారావుపేట పాఠశాలలను రిసోర్స్ పర్సన్స్ జీ.దుర్గారావుతో కలిసి శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మమేకం అయ్యి వారి యొక్క అంతర్గత సామర్థ్యాలను సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులచే తరగతి అభ్యసన సామర్థ్యం తెలుసుకుని పాఠాలు చదివించడం, డిక్టేషన్‌లు రాయించడాన్ని ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఐటీసీ ఎమ్మెస్కే నిర్మించిన ప్రహరీ గేటు, మరుగుదొడ్లు పిల్లల హ్యాండ్ వాష్ ఉపయోగకరంగా ఉన్నాయని స్వచ్ఛంద సంస్థలు పాఠశాలలను దత్తత తీసుకుని మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం పాఠశాల సిబ్బంది విద్యార్థులు, గ్రామస్తులు బెక్కంటి శ్రీనివాసరావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు జ్యోతి, ధనలక్ష్మి, పలువురు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలు చేయాలి

### -సీపీఐ(ఎం.ఎల్)మాస్‌లైన్ ప్రజాపంథ

*దుమ్ముగూడెం,ప్రభాతవార్త ::*

రైతులు తాము పండించిన పంటలకు మద్దతు ధర అందేలా స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను ప్రభుత్వం అమలు చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ ప్రజాపంథ అనుబంధ సంఘ రైతు సంఘం ఏఐకేఎంఎస్ మండల కమిటీ ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఆ సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు సున్నం వీరభద్రం, డివిజన్ నాయకుడు సాయన్న ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండల తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్‌కు శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో రైతు సమస్యలపై ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. స్వామి నాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు రైతులు పండించిన పంటలకు సమగ్ర ఖర్చుల ప్రాతిపదికన మద్దతు ధరలు ప్రకటించాలని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను పెంచి వాటి పనితీరును వేగవంతం చేయాలని, దళారుల అక్రమ దోపిడిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రామిచిట్టి, లక్ష్మీ, సాయన్న, రామక్క, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి కార్తీక మాసం ప్రారంభం

**-అయ్యప్ప ఆలయంలో నెలరోజుల పాటు ప్రత్యేక పూజలు**

*కాటారం, నవంబర్ 1, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నేటి నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ శుక్రవారం ప్రకటనలో పేర్కోంది. ప్రతి రోజు సాయంత్రం 6గంటలకు కార్తీకదీపం వెలిగించడం జరుగుతుందని తెలిపారు. పూజల్లో పాల్గొనడానికి రూ.516/- చెల్లించి పేరు, కుటుంబ సభ్యుల పేర్లతో నెల రోజుల పాటు ప్రత్యేక అర్చనలు, అభిషేకం చేయబడుతుందని తెలిపారు. కావున ఆధ్యాత్మిక భక్తులు, సేవతత్పరులు పేర్లను నమోదు చేసుకొని స్వామి వారి కృప, కరుణా, కటాక్షం పొందగలరని అన్నారు. ఆలయ అర్చకులు గండూరి భాను ప్రసాద్ శర్మ సెల్ 9912877302 సంప్రదించాలని తెలిపారు.

## గండ దీపం నుండి స్వామివారి కొండపైకి దారి

**-త్వరలోనే రూట్‌మ్యాప్ అమలయ్యేలా చర్యలు చేపడుతాం..**

**-బుగులోని గుట్టను పరిశీలించిన దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్**

*రేగొండ, నవంబర్ 1, ప్రభాతవార్త*



మండలంలోని తిరుమలగిరి శివారులో కొండపై ఉన్న గండ దీపం నుండి స్వామివారు నిలిచిన కొండ వరకు దారిని పరిశీలించినట్లు దేవాదాయ శాఖ వరంగల్ జోనల్ డిప్యూటీ కమీషనర్ టి.శ్రీకాంత్ రావు తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు శుక్రవారం బుగులోని జాతర పనులు ఉత్సవ కమిటీ ఛైర్మన్ రోంటల వెంకటస్వామితో కలిసి కమీషనర్ శ్రీకాంత్ రావు పరిశీలించారు. జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే రూట్‌మ్యాప్‌ని తయారు చేపిస్తామని అన్నారు. గండ దీపం నుండి స్వామివారి కొండపైకి మ్యాపును అమలయ్యేలా చూస్తామన్నారు. రెండు, మూడు రోజుల్లో అన్ని ఏర్పాట్లను చేస్తామని తెలిపారు. అధికారులు, కమిటీ దగ్గరుండి ఏర్పాట్లను చూడాలని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ డిఈ చిమ్మని రమేష్ బాబు, వరంగల్ అసిస్టెంట్ కమీషనర్ ఆర్.సునీత, డైరెక్టర్లు కుర్మాచలం వెంకటేశ్వర్లు, సుంకు జితేందర్, తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మల విజేందర్, నాయకులు గంగుల రమణా రెడ్డి, పల్నాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి నేలకొరిగిన వరి పంట

*మహాముత్తారం, నవంబర్ 1, ప్రభాతవార్త*

భారీ వర్షానికి పంటలు దెబ్బతిన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో కురిసిని భారీ వర్షానికి వివిధ గ్రామాలలో వరి పంట నేలకొరిగింది. అదేవిధంగా పత్తి పంట దెబ్బతింది. చేతికందే పంట నేలపాలు కావడంతో రైతుల కంట కన్నీరు మున్నీరవుతుంది. ఆరుగాలం కష్టపడి పంటలను సాగు చేసుకుంటే అకాల వర్షం రూపంతో పంటలు దెబ్బతినడంతో రైతులు కుదేలు అవుతున్నారు. అధికారులు సర్వే నిర్వహించి నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.



## డిసిసి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-చిట్యాల డిసిసి బ్యాంక్ మేనేజర్ శ్రీవాణి**



*చిట్యాల, నవంబర్ 1, ప్రభాతవార్త*

వరంగల్ జిల్లా సహకార బ్యాంకు లిమిటెడ్(డిసిసి) చిట్యాల పరిధిలోని బ్యాంక్ సేవలు రైతులు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల బ్యాంకు మేనేజర్ ఎ.శ్రీవాణి కోరారు. శుక్రవారం మండలంలోని చింతకుంట రామయ్యపల్లిలో డిసిసి బ్యాంకు సేవలపై రైతులకు, బ్యాంకు వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ..రైతులకు, వినియోగదారులకు బ్యాంకు అందిస్తున్న సేవలను వివరించారు. ఇన్సూరెన్స్, మార్టిగేజ్ లోన్స్, క్రాఫ్ లోన్స్, గోల్డ్ లోన్స్ సదుపాయాలు అందిస్తుందని చెప్పారు. బ్యాంకు సేవలను ఎలాంటి అపోహలు లేకుండా ఉపయోగించుకోవాలని కోరారు. ఫిక్స్ డిపాజిట్స్ పైన ఎక్కువ వడ్డీ రేట్లను డిసిసి బ్యాంక్ అందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ పోషాల రాజేష్, సిబ్బంది రమేష్, రైతులు పాల్గొన్నారు.

## పోయిన మొబైల్‌ను అప్పగించిన ఎస్సై

*చిట్యాల, నవంబర్ 1, ప్రభాతవార్త*



మండలంలోని జడలపేట గ్రామానికి చెందిన బేకరి షాప్ యాజమాని ముఖేష్ గత మూడు రోజుల క్రితం భూపాలపల్లి జిల్లా కేంద్రానికి వెళుతున్న క్రమంలో తన వివో మొబైల్ ఫోన్ పోయిందని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సిఈఐఆర్ ఫోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్‌ను గుర్తించి తిరిగి బాధితుడికి అందజేసినట్లు చెప్పారు. మొబైల్ ఫోన్‌ను గుర్తించడానికి కృషి చేసిన పోలీస్ సిబ్బంది కోమల, మమత, లాల్‌సింగ్ తదితరులను ఎస్సై శ్రావణ్ కుమార్ అభినందించారు.

## ఎస్సీసెల్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా రాజ్ కుమార్

*చిట్యాల, నవంబర్ 1, ప్రభాతవార్త*



ఎస్సీ సెల్ చిట్యాల పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎస్సీ సెల్ జిల్లా ఛైర్మన్ దండు రమేష్ ఆదేశాల మేరకు పట్టణ కమిటీని నియమించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు బొట్ల రవి తెలిపారు. అధ్యక్షుడిగా మైదం రాజ్ కుమార్, ఉపాధ్యక్షునిగా ఆరేపల్లి నరసింహా రాములు, ప్రధాన కార్యదర్శిగా పుల్ల సమ్మయ్య, సహాయ కార్యదర్శిగా ఆరేపల్లి రామస్వామి, కోశాధికారిగా గుర్రం అశోక్, ప్రచార కార్యదర్శిగా ఆరేపల్లి లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా ఏకు కిషన్, సరికొమ్ముల ఆనందం, కుమార్, పంబాల ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కమిటీ ఏర్పాటుకు సహకరించిన జిల్లా, మండల నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## పిడుగుపాటుతో దుక్కిటెద్దు మృతి

*మహాముత్తారం, నవంబర్ 1, ప్రభాతవార్త*

గురువారం కురిసిన వర్షానికి పిడుగుపాటుతో దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో చోటుచేసుకుంది. మహాముత్తారం మండలం వజినేపల్లి గ్రామానికి చెందిన యాదండ బాలయ్యకు చెందిన దుక్కిటెద్దు పిడుగుపాటుకు గురై మృతి చెందినట్లు తెలిపారు. దుక్కిటెద్దు విలువ సుమారు రూ.75,000/-వరకు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందజేయాలని బాధితుడు కోరాడు.




## నేటి నుండి కోటగుళ్లలో కార్తీకమాసోత్సవాలు

**-నవంబర్ 15న కార్తీక దీపోత్సవం**

**-ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు**

**-పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి**

*గణపురం, నవంబర్ 1, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శనివారం నవంబర్ 2వ తేదీ నేటి నుండి కార్తీక మాస ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. నవబంర్ 2నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు నెలరోజుల పాటు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదేవిధంగా నెల రోజుల కార్యక్రమాల్లో భాగంగా కార్తీక వనభోజనాలు, గోమాతలకు పూజలు, సత్యనారాయణ వ్రతాలతో పాటు నవంబర్ 15న కార్తీకదీపం కార్యక్రమం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. దీపోత్సవం సందర్భంగా సుమారు 10వేల మట్టి ప్రమిదలతో ఆలయాన్ని అలంకరించనున్నారు. కార్తీకమానం సందర్భంగా ప్రతి సోమ, శుక్రవారాల్లో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించనున్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులు దీపోత్సవానికి నూనెను అందించే వారు ఆలయ నిర్వాహకులు నాగపూరి శ్రీనివాస్ గౌడ్, ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజుల సెల్ నెంబర్లు 9949749675, 9100512458 సంప్రదించాలన్నారు. దీపోత్సవానికి నూనెను అందించే భక్తుల నామ గోత్రాలపై ప్రతి రోజూ సాయంత్రం పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పరిరక్షణ కమిటీ తెలిపింది.

## ఓసి-3 వరద నీటితో మునిగిన పంటలు


**-అధికారులను కలిసిన బాధిత రైతులు**

**-నష్టపరిహారం అందజేయాలని వేడుకోలు**

*గణపురం, నవంబర్ 1, ప్రభాతవార్త*



మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఓసి-3 వరద నీరు పంట పొలాల్లో నుండి ప్రవహించడంతో మినుము, పెసర, మిర్చి పంటలకు వరద తాకిడికి దెబ్బతిన్నాయి. భారీ వర్షంతో డంపింగ్ యార్డ్ నుండి ప్రవహించిన నీరు నేరుగా కోతకు గురై పంట పొలాల వైపు రావడంతో పలుచోట్ల కోతకు గురై పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో బాధిత రైతులు గొర్రె రవి, గొర్రె నాగరాజు, ఈడబోయిన సంతోష్, ఈడబోయిన రవి, కొడారి ధనంజయ్‌లు శుక్రవారం కలెక్టర్ సింగరేణి జిఎం ఆర్జీఓ కార్యాలయాల్లో నష్టపరిహారం చెల్లించాలని వినతి పత్రం సమర్పించారు. సింగరేణి అధికారులు దెబ్బతిన్న పంటలను పరిశీలించి నష్టపరిహారం అందేలా చూడాలని అధికారులను వేడుకున్నారు.



## స్వెటర్ మార్కెట్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

*బాలసముద్రం, ప్రభాతవార్త, నవంబరు 01:*

హన్మకొండ అశోక హోటల్ ఎదురుగా పాత మున్సిపాలిటీ మైదానంలో నూతనంగా ఏర్పాటు చేసిన నేపాలి టిబెటన్ స్వెటర్ మార్కెట్ ఎగ్జిబిషన్‌ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ప్రతియేటా శీతకాల ప్రారంభ దశ నుండి మార్చి వరకు హన్మకొండ నగర ప్రజలకు నేపాల్ టిబెటన్ వారు నాణ్యమైన అన్ని రకాల చిన్నవారి నుండి పెద్దవారి వరకు ఉపయోగపడే ఉలెన్‌తో తయారు చేసిన వివిధ రకాల దుస్తులను అతి తక్కువ ధరలకు అందించడం పట్ల ఎమ్మెల్యే వారిని కొనియాడుతూ అబినందించారు. టిబెటన్ రిఫ్యూజ్ వారికి ఎల్లవేళలా ఏ సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని, పేదలైన నేపాలి టిబెటన్ శరణార్థులకు ప్రతి ఒక్కరు ఆదుకోవాలని ఆయన అన్నారు. టిబెటన్ ఉలెన్ స్వెటర్ మార్కెట్ అసోసియేషన్ హన్మకొండ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే



నాయిని ముఖ్య అతిథిగా పాల్గొని వారి సాంప్రదాయ పద్దతిలో పూజ కార్యక్రమం నిర్వహించి రిబ్బన్ కట్ చేసి ఎగ్జిబిషన్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ పింగల్ భగవాన్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు టి.మనోహర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

### - ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

### - జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు

*బాలసముద్రం, ప్రభాతవార్త, నవంబరు 01:*

భారతదేశానికి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి, మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లబాయ్‌పటేల్ జయంతి సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ ఎంపీ కడియం కావ్య,వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్‌రావు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ఉప ప్రదాని సర్దార్ వల్లబాయ్ పటేల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళా శక్తికి మార్గదర్శిగా నిలిచిన మహోన్నత నాయకురాలు ఇందిరాగాంధీ అని, పేదబడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వారికి బాటలు వేశారని వారి వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా వారి సేవలను ఆ కుటుంబం చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటున్నామన్నారు. మొదటిసారి బ్యాంకులను



జాతీయం చేసి పేదలందరికీ భూపంపిణీ చేసి అనేక సంస్కరణలు చేపట్టారన్నారు. గరీబీ హటావో అనే నినాదంతో దేశ ప్రజలను ఉత్తేజపర్చారన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ ఇందిరాగాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు వెల్లాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, సీనియర్ నాయకులు ఎం.పి.ఆనంద్, మండల సమ్మయ్య, నల్ల సత్యనారాయణ, తౌటం రవీందర్, సయ్యద్ అజ్గర్, బంక సరళ, తాల్లపెల్లి మేరీ, బంక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర వివరాలతో సర్వే చేపట్టండి

### -బల్దియా అదనపు కమిషనర్ జోనా

### - ఎన్యుమనేటర్లకు శిక్షణ తరగతులు

*పోచమ్మమైదాన్, ప్రభాతవార్త, నవంబరు 01:*

సమగ్ర వివరాలతో సర్వే చేపట్టాలని బల్దియా అదనపు కమిషనర్ జోనా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 6 నుండి 18 వరకు నిర్వహించనున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధితో పాటు రాజకీయ సర్వే నిర్వహించనున్న నేపథ్యంలో వరంగల్ జిల్లాలో గల బల్దియా పరిధి ప్రాంత కాశిబుగ్గ సర్కిల్ వార్డులలో సర్వే నిర్వహించు ఎన్యుమరేటర్లకు పోచమ్మ మైదాన్ అబ్బూస్ వేడుకల మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా కమిషనర్ ఆదేశాల మేరకు సర్వేలో పాల్గొనే



ఎన్యుమరేటర్లకు శిక్షణ అందించడం జరుగుతుందని, ఇందుకోసం ఎంపికైన మున్సిపల్ సిబ్బంది రిసోర్స్ పర్సనల్ అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, మున్సిపల్ బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లకు శిక్షణ అందజేయడం జరుగుతుందని, ఇందుకోసం ప్రభుత్వం రూపొందించిన 73 ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళిపై సంపూర్ణ అవగాహన కల్పించుకొని సమగ్ర సమాచారంతో సర్వే నిర్వహించాలని, ఇందుకోసం ప్రతి ఎన్యుమరేటర్ వారికి కేటాయించిన గృహాల సంబందిత సమాచార జాబితాను సిద్ధం చేసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్‌వోలు షహజాది బేగం, శ్రీనివాస్, సూపరిండెంట్ హబీబ్, టీఎంసీ రమేష్, ఐటీ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

### - కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్

*పరకాల, ప్రభాతవార్త, నవంబరు 01:*

భారతదేశ మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ కొనియాడారు. గురువారం ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరాగాంధీ, సర్దార్ వల్లాభాయ్‌పటేల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజాస్వామ్యంలో అనేక సంస్కరణలుచేసి ప్రజాహిత నిర్ణయాలు తీసుకొని ఈ దేశ ప్రజలకు అమ్మగా ఇందిరాగాంది చిరస్మరణీయం అని పేర్కొన్నారు. నేటికి కూడా అన్ని ప్రభుత్వాలు ఇందిరమ్మ పాలన తేవాలని ఆదర్శంగా తీసుకుని చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ప్రపంచ భారతదేశంలో రాజరిక పాలనను అన్నింటిని భారత యూనియన్‌లో చేర్చిన ఘనత సర్దార్ వల్లాభాయ్‌పటేల్‌దే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఈర్ల చిన్ని, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గోనాద్, మాజీ ఎంపీపీ రాంమూర్తి, బొచ్చు చందర్, మడికొండ సంపత్, మంద నాగరాజు, చందుపట్ల రాఘవరెడ్డి, ఒంటేరు శ్రవణ్, బొచ్చు బాబు, పసుల భద్రయ్య, లక్కం వసంతా, శంకర్, పసుల నాగరాజు, ఎండీ షఫీ, ఎండీ అశ్రీఫ్, మంద శ్యాం, గుట్ట రమేష్, బొచ్చు భాస్కర్, గడ్డం శివ తదితరులు పాల్గొన్నారు.






## వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు మరువలేనివి

### - ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి.విజయభాను

*బాలసముద్రం, ప్రభాతవార్త, నవంబరు 01:*



భారతదేశ మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి.విజయభాను అన్నారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి ఉత ్స వాలు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మి కులతో కలిసి ఘనంగా నిర్వఎిూంచారు. ఈ సందర్భంగా ఆర్ఎం విజయభాను మాట్లాడుతూ వల్లభాయ్‌పటేల్ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా స్వతంత్ర పోరాటంలో పాల్గొని బ్రిటీష్ వారికి ఎదురు తిరిగి ఉక్కు మనిషిగా పేరు తెచ్చుకున్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. స్వతంత్రం సిద్ధించిన తరువాత కూడా నిజాం పరిపాలకులు రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేయకుండా పరిపాలన సాగిస్తున్న సమయంలో కేంద్ర హోంమంత్రిగా ఉన్న సర్దార్ వల్లబాయ్‌పటేల్ 1948లో చాకచక్యంతో కేంద్ర మిలటరీ బలగాలను నిజాం రాజ్యానికి పంపించి నిజాం రాజ్యాన్ని భారతదేశంలో విలీనం చేసిన ఘనత వల్లబాయ్‌పటేల్‌ది అని అన్నారు. స్వాతంత్ర్య ఫలితం కారణంగానే ఈ రోజు భారతదేశంలో స్వేచ్ఛ స్వతంత్రాలతో ఊపిరి పీల్చుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్స్ కేశరాజు భానుకిరణ్, పీవో అర్పిత, ఆఫీస్ సూపరింటెండెంట్ వీరన్న, ఏవో ఆఫీస్ సూపరింటెండెంట్ సురేందర్, సీనియర్ అసిస్టెంట్ ఎల్లయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా వర్ధంతి

*భీమదేవరపల్లి, నవంబర్ 01, ప్రభాతవార్త :*



మేజర్ గ్రామ పంచాయతీ ముల్కనూర్‌లో ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ నెల 30న గురువారం రోజున ముల్కనూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నావాళులర్పించిన అనంతరం ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తొలి భారతదేశ మహిళా ప్రధానిగా ఉండి సాహసోపేతమైన నిర్ణయాలతో గరీబ్ హటావో నినాదంతో దేశవ్యాప్తంగా పేదరిక నిర్మూలన కోసం చారిత్రాత్మక పనులతో చిరస్థాయిగా ఉక్కు మహిళగా ప్రపంచవ్యాప్తంగా కొని ఆడారని గుర్తు చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి ఆదరి రవీందర్ చిదురాల స్వరూప దస్తరి కిషోర్ మాచర్ల సదానందం డబ్బా శంకర్ దారుగోని నరేందర్, గౌడ బొల్లపల్లి ప్రకాష్, గుడికందుల రాజు, దొంతర వేణి, రవీందర్, మాడుగుల వీరస్వామి, సదర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్‌కు ఓవరాల్ చాంపియన్ అవార్డు

*పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త, నవంబరు 01:*

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వరంగల్ బ్రాంచ్‌కు ఓవరాల్ చాంపియన్ అవార్డు లబించింది. గురువారం తెలంగాణ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైదరాబాద్‌లోని కోటిలో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఓవరాల్ చాంపియన్ షిప్‌తో పాటు ప్రెసిడెంట్ డాక్టర్ అన్వర్ మహమ్మద్, సెక్రటరీ డా.బింగి శ్రీనివాస్, ట్రెజరరీ డాక్టర్ దిడ్డి శ్రవన్‌కుమార్‌లను వ్యక్తిగత అవార్డులతో పాటు నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ దిలీప్ భానుషాలి, అమెరికన్ ఫిజీషియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ కత్తుల సతీష్, డాక్టర్ రవీందర్‌రెడ్డి, ఐఎంఏ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ కాళీప్రసాద్‌లను ఘనంగా సన్మానించారు.



# బిజెపి సభ్యత్వ నమోదులో చురుకుగా పాల్గొనాలి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం**

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్**



**ములుగు, నవంబర్ 1, ప్రభాతవార్త :** బిజెపి సభ్యత్వ నమోదు లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం పిలుపునిచ్చారు. ములుగు జిల్లా లోని బూర్గుపేట గ్రామంలో మండల అధ్యక్షులు పైడాకుల మల్లేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గత 10 సంవత్సరాలుగా ప్రజా సంక్షేమ సుపరిపాలన అభివృద్ధికి, మూడో సారి అధికారం చేపట్టిన బిజెపి పార్టీని బలపర్చడానికి ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు చేయాలని ఆయన కోరారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకంలో 70 సంవత్సరాల పై బడిన అవ్వా తాతలకు, ఆరోగ్య సమస్యల కోసం 5 లక్షల ఆరోగ్య భీమా ప్రత్యేకంగా ప్రవేశపెట్టినందున ఇలాంటి మంచి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ బిజిపికి మద్ధతుగా సభ్యత్వ నమోదు ఇంటింటా తిరిగి సభ్యత్వ సేకరణ చేయనైనదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రియాశీల సభ్యత్వ ప్రముఖ్ భూక్య జవహర్ లాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్రాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణాకర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి గూడెపు సంతోష్, గంప వినోద్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# కుల గణనను స్వాగతిస్తున్నాం

**– బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు**



**బాలసముద్రం, ప్రభాతవార్త, నవంబరు 01:** తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నవంబర్ 6 నుండి బీసీ కులగణన చేపట్టడం చారిత్రాత్మకమని కుల గణనను స్వాగతిస్తున్నామని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ తిరునహరి శేషు, బీసీ ఐక్య కులాల వేధిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్‌రావు తెలిపారు. నక్కలగుట్టలో జరిగిన సమావేశంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు కుల గణన చేపట్టడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కుల గణన ద్వారా రాష్ట్రంలో ఉన్న బలహీన వర్గాల ఆర్థిక సామాజిక రాజకీయ విద్య ఉపాధి స్థాయిలను తెలుసుకోగలుగుతామన్నారు. అలాగే భవిష్యత్‌లో ఆయా వర్గాల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వ విదానాల రూపకల్పనకు కుల గణన సహాయపడుతుందని అభిప్రాయ పడ్డారు. ఇప్పటికే బీహార్ ప్రభుత్వం కుల గణనను పూర్తి చేసిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కుల గణనకు సిద్ధమవుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా జనగణనలో భాగంగా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే సోమిడి అంజన్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కులగణన తరువాత కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన మేరకు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చిత్తశుద్ధితో అమలు చేయాలని అభిప్రాయపడ్డారు. నవంబరు 2వ తేదీన హనుమకొండలో స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్ల పైన తెలంగాణ బీసీ కమీషన్ బహిరంగ విచారణ చేపట్టడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ బహిరంగ విచారణ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న బీసీలు హాజరై తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు దూరబోయిన సతీష్, పిట్టల శ్రీనివాస్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్‌బియ్యం తూకాల్లో తేడాలు

**– ఎంఎల్ఎస్ పాయింట్‌ల వద్ద డీలర్లకు వచ్చే బియ్యం చోరీ**

**– కనిపించని దోపడీ**

**– అధికారులు, కాంట్రాక్టర్లకు పంపకాలు**



పరకాల, ప్రభాతవార్త, నవంబరు 01: రేషన్ బియ్యం అక్రమాల పాలవుతుంది. ఇప్పటి వరకు రేషన్ డీలరన్ల నుంచి వినియోగదారులకు అందించే బియ్యం పక్కదారి పడుతున్నట్లు ఆరోపణలు రాగా ఇప్పుడు ఎంఎల్ఎస్ పాయింట్‌ల నుంచే అవకతవకలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఇందుకు డీలర్లకు వచ్చే బియ్యం బస్తాలే నిదర్శనం. ఒక్కో బస్తా 50 కిలోల 600 ఉండాల్సి వుండగా 2 కిలోల వరకు తక్కువగా ఉంటున్నాయి. డీలర్లకు వచ్చే బియ్యాన్ని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద దోపిడీ చేస్తున్నట్లు సమాచారం. ఇలా వచ్చిన సొమ్మును కాంట్రాక్టర్లు, అదికారులు పంచుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**– ఎంఎల్ఎస్ పాయింట్‌లో దోపిడి..**

ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలకు పంపిణీ చేసే రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నయ్ అనగానే దానికి కారకులు డీలర్లే అనడం పరిపాటిగా మారింది. కానీ అసలు దోపిడీ ఎక్కడ జరుగుతున్నది..? లక్షలాది రూపాయల పాపపు సొమ్మును పంచేసుకునేవారెవరు..? అనే విషయాలు తెలిస్తే అవాక్కవ్వడమే. పరకాల ఎంఎల్ఎస్ పాయింట్ ద్వారా డీలర్లకు 50 కిలోల బస్తాలు చేరుతాయి. ఇక్కడ డీలర్లకు చేరే బియ్యంలో దోపిడీ జరుగుతున్నది. స్టేజ్-1 నుంచి స్టేజ్-2కు వేబ్రిడ్జి ద్వారా కాంటాలు వేస్తారు. కానీ స్టేజ్-2 నుండి డీలర్లకు వచ్చే బియ్యాన్ని మాత్రం బస్తాలుగా పంపిస్తున్నారు.

**– బస్తాకు 2కిలోలు తక్కువ...**

డీలర్లకు వచ్చే 50 కిలోల బస్తాలో 2 నుంచి రెండున్నర కిలోల వరకు బియ్యం తక్కువ వస్తున్నట్లు డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డీలర్లకు రావలసినవి నికరంగా బస్తాతో కలిపి 50.60 కిలోలు ఉండాల్సి వఉండగా 49 కిలోలు మాత్రమే ఉంటున్నాయి. కొన్ని బస్తాలు 45 నుంచి 47 కిలోలే ఉంటున్నాయి. ఇదేమని ప్రశ్నించే డీలర్లపై దాడులు చేసి కిలో నుంచి 10 కిలోలు తక్కువ ఉన్నా ఎక్కువ ఉన్నా 6ఏ కేసులు నమోదు చేస్తున్నందున కిమ్ అనకుండా ఉంటున్నారు. అదే ఎంఎల్ఎస్ పాయింట్‌ల నుంచి వచ్చే బియ్యాన్ని మాత్రం ఎవరూ తనిఖీ చేయడం లేదని, దానికి లోలోపల ఆమ్యామ్యాలు అంది పుచ్చుకోవడం కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. ఒక్కో బియ్యం బస్తాలో 2 కిలోలు తక్కువగా ఉంటుండగా ఈ డబ్బులను అంతా కలిసి పంచుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరి కిలో నుంచి 10 కిలోల బియ్యం ఎక్కువా లేదా తక్కువ ఉన్నా డీలర్లపై 6 ఏ కేసులు నమోదు చేసే అధికారులు ఎంఎల్ఎస్ పాయింట్‌ల నుంచి డీలర్లకు వచ్చే బియ్యాన్ని ఎందుకు చెక్ చేయడం లేదని పలువురు డీలర్లు ధ్వజమెత్తుతున్నారు.

# కాల్వపల్లిలో కుల గణన సర్వే


***రాజాపేట, నవంబర్ 1 ప్రభాతవార్త :***

రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో కొనసాగుతున్న కుల గణన సర్వేను శుక్రవారం డిపిఓ, రాజాపేట మండల ప్రత్యేక అధికారిణి సునంద ఆకస్మికంగా సదర్శించారు. సర్వే చేస్తున్న వారికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. వారి అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో కిషన్, రాజాపేట మండల యువజన విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంజ నరేష్, గ్రామ పంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# డా. గోపాల్ రావుకు స్వాగతం

## డా. అల్లెం అప్పయ్యకు వీడ్కోలు




**ములుగు, నవంబర్ 1, ప్రభాతవార్త :** ములుగు జిల్లా నూతన డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. గోపాల్ రావుకు స్వాగతం పలికి, బదిలీపై వెళ్లిన డా. అప్పయ్య లకు ములుగు టీబీ మాజీ నియంత్రణ అధికారి, ప్రస్తుత నల్లబెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. పోరిక రవీందర్ వీడ్కోలు చెప్పారు. ఇరువురు కూడా వారి వారి విధుల్లో ప్రజలకు ఎంతో సేవ చేయాలని అన్నారు. ములుగు జిల్లా ఆవిర్భావం నుండి ములుగు డిఎంఅండ్ హెచ్‌ఓ గా ఎంతో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించిన డా. అల్లెం అప్పయ్య బదిలీపై వెళ్లడం బాధాకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లాలోని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# కళా ఉత్సవ్ విద్యార్థులకు రూ. 10 వేలు ప్రోత్సహకం

**జాతీయ స్థాయిలో విద్యార్థులు ప్రతిభ కనబరుచాలి**

**రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్**

**కాంగ్రేస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు ఎర్రబెల్లి మనోజ్ కుమార్**



**ములుగు, నవంబర్ 1, ప్రభాతవార్త :** కళా ఉత్సవ్ 2024 కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా లోని వివిధ మండలాలలో పోటీలో పాల్గొని జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు నవంబర్ 1, 2 వ తేదీలలో హైదరాబాద్ హైటెక్ సిటీలో నిర్వహించే రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ 2024 కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు, ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు ఎర్రబెల్లి మనోజ్ కుమార్ లు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించారు. జిల్లాలోని విద్యార్థులంతా కళా ఉత్సవ్ కార్యక్రమంలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో కూడా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ ప పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, అధికార ప్రతినిధి అహ్మద్ పాషా, మాజీ ఎంపీటీసీ రాజు, జిల్లా నాయకులు బిక్షపతి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇంటర్ యూనివర్శిటీ బాస్కెట్ బాల్ ఎంపిక

***ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 1 ప్రభాతవార్త :***



కేయూ పురుషుల బాస్కెట్ బాల్ జట్టును ఎంపిక చేసినట్లు కేయూ క్రీడాకార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య తెలిపారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని క్రీస్తు యూనివర్శిటీ నిర్వహించే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని వారు తెలిపారు.

## పూర్ణగిరి లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరి మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో గల స్వయంభు శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో స్వాతి నక్షత్రం సందర్భంగా శుక్రవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ఉపాసనకులు బత్తిని రాములు గౌడ్ ఆధ్వర్యంలో వేకువ జామున 5 గంటలకు స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణ, అభిషేకసేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహస్వామి



ఆలయ పూజారి పవన్ కుమార్ శర్మ, వెంకటేష్ శర్మ, కంబాల పల్లి ఆంజనేయులు, తిరుమలేష్, శేఖర్, కుమార్, శ్రీను, పాక జహంగీర్, నల్లమాసు ధానయ్య, దయానంద్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

*ఆలేరు ప్రభాతవార్త:*

ఆలేరు పట్టణ కేంద్రంలో 105వ ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక సివిల్ సప్లై గోదాం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిధిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ హాజరై, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే ఆనాడు అమెరికా నగరం శ్రీకాకుళం నగరంలో కానుపురంలో 18 గంటల పని విధానాన్ని ఆనాడు బ్రిటిష్ సామ్రాజ దేశానికి వ్యతిరేకంగా



పోరాడి ఎనిమిది గంటల పనిని దక్కించుకున్న చరిత్ర ఏఐటీయూసీదే అని అన్నారు. అదేవిధంగా రాబోయే రోజులలో కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలను వ్యతిరేకంగా ఉద్యమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుటూరు శీను, వెంకటేష్, ఉప్పలయ్య, జాంగిర్, చంద్రయ్య, బీరయ్య, రమేష్, గజరాజు, సంపత్, దొంతుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హక్కుల సాధన రాష్ట్ర ఉపాధ్యాక్షుడిగా కళ్లెం కృష్ణ

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

బీసీ హక్కుల సాధన రాష్ట్ర ఉపాధ్యాక్షుడిగా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన కళ్లెం కృష్ణ నియామకం అయ్యారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గం సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కళ్లెం కృష్ణను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా కళ్లెం కృష్ణ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ హక్కుల కోసం, రిజర్వేషన్ల కోసం ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. బీసీలందరిని ఐక్యం చేసి, బీసీలకు రావాల్సిన వాటాపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని వెల్లడించారు. బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమన్నారు.



## ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### -జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*

జిల్లాలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ కార్యాలయం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ధాన్యం గతం కన్నా తక్కువగా వచ్చిందని అధికారులను ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం తేమ శాతాన్ని ఆయన పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వెంటనే కొనుగోలును చేపట్టాలని అన్నారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో రిజిష్టర్‌లను, రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట మండల ఎంపీడీవో రాములునాయక్, ప్రత్యేకాధికారి రాజారామ్, డిప్యూటీ తహసిల్దార్ షఫీయుద్దీన్, ఆర్ఐ మల్లికార్జునరావు, ఏపీఎం పకీరయ్య, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## ధర్మ యుద్ధ మహాసభను జయప్రదం చేయాలి

### - నియోజకవర్గ ఇంఛార్జ్ బచ్చలకూరి ప్రసాద్

*నేరేడుచర్ల నవంబర్ 1 ప్రబాతవార్త*

ఈనెల 4న నల్లగొండలో జరిగే ధర్మ యుద్ధ మహాసభను జయప్రదం చేయాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంఛార్జ్ బచ్చలకూరి ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగాలను భర్తీ చేయవద్దని డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్మయుద్ధ మహాసభతో రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమం మొదలవుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్, నాయకులు పోతుంగటి మధు, నన్నెపంగు నాగేష్, పల్లెపంగ వెంకన్న, మచ్చ సైదులు, జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.



## సర్వేలో పాల్గొనని ఐసిడిఎస్ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

*భువనగిరి ప్రభాతవార్త:*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనని పలువురు ఐసిడిఎస్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు షోకాజు నోటీసులు జారీ చేశారు. ప్రాజెక్ట్ పరిధిలో పనిచేస్తున్నా అంగన్వాడీ టీచర్స్‌కు సమగ్రకుల గణన సర్వే చేయడానికి విధుల్లో పాల్గొనాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ సర్వేలో పాల్గొనని సిబ్బందికి కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. షోకాజ్ నోటీసులు జారీ అయినవారిలో యాదగిరిగుట్ట మండలంలో కె.శోభారాణి, అనురాధ, బండ మీన, ఎన్.రమణ, ఎండీ.అక్తర్ సుల్తాన్, పి.సుజాత, వి.రమాదేవిలు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*గుండాల ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కోడపర్తి వెంకటేష్ కుటుంబానికి పలువురు దాతలు ఆర్థిక సాయం అందజేశారు. దాతల నుంచి సేకరించిన ఆర్థిక సహాయం రూ.7,800లను వెంకటేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద కాలంలో ఒక నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన దాతలను స్థానికులు అభినందించారు.

## ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

*మఠంపల్లి నవంబర్ 1 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శు క్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం మారితే శంకుస్థాపన శిలాఫలకాలు మారుస్తారా..?

*పరకాల, ప్రభాతవార్త, నవంబరు 01:*



మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మంజూరు చేయించిన నిధులను మేము తీసుకొచ్చామని చెప్పుకోవడం సమంజసమేనా అని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. శంకుస్థాపన శిలాఫలకం వద్ద బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒక అధికారిక శిలాఫలకం ఉండగా మరొకటి ఏర్పాటు చేయడం వల్ల అప్పటి ప్రభుత్వాన్ని, అప్పటి ప్రజాప్రతినిదులను అగౌరవ పరిచినట్లు అవుతుందన్నారు. దీనికి అధికారులు బాధ్యత వహించాలన్నారు. దామెర మండలం సింగరాజుపల్లి గ్రామం నుండి హరిశ్చంద్రనాయక్‌తండా వరకు నాటి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సింగరాజుపల్లి, వెంకటాపూర్, ల్యాదెల్ల, హరిశ్చంద్రనాయక్‌తండా గ్రామాల రైతుల కోరిక మేరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి జీఓ నంబర్ 244 5 సెప్టెంబర్ 2023న ఎస్‌టీఎస్‌డీఎఫ్ గ్రాంట్ ద్వారా రూ.3కోట్ల 4 లక్షల నిధులు మంజూరు చేయించి అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అక్టోబర్ 2 2023న శంకుస్థాపన చేసి శిలాఫలకం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కొత్త నిధులు మంజూరు చేయించకుండా అదనపు పనులు తీసుకురాకుండా పాత పనికే మళ్లీ శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. గారడీ మాటలతో ప్రజలను మోసం చేయడమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దామెర మండల పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిదులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజాపేటలో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

*రాజాపేట నవంబర్ 1, ప్రభాతవార్త :*



రాజాపేట మండల కేంద్రంలో ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అని, 20 సూత్రాల కార్యక్రమం లాంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి, పేదల అభ్యున్నతికి గరీబి హటావోతో పేదరికాన్ని, అసమానత్వాన్ని తగ్గించిన మహానేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా దీపావళి, లక్ష్మి పూజలు

*రాజాపేట, నవంబర్ 1 ప్రభాతవార్త :*



దీపావళి పర్వదినం లక్ష్మి పూజలు కార్యక్రమాలను రాజాపేట మండలంలో గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామున తలంటు స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి ప్రత్యేక పూజలు చేశారు. మంగళహారతులు సమర్పించారు. అనంతరం బాణాసంచాలు కాలుస్తూ పండుగను కొనసాగించారు. సాయంత్రం వర్తక వ్యాపారులు, పలువురు లక్ష్మి పూజలను జరుపుకున్నారు. కార్యక్రమాల విశేషాన్ని బ్రాహ్మణోత్తములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు.

# ఫోన్ పోతే సిఇఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి

### - పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

*హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త :*

సెల్ ఫోన్ యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే చింతించవద్దని తక్షణమే సిఇఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు ఇవ్వాలని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు సూచించారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల స్వాదీనంకు సంబంధించి సీసీఎస్ పోలీసుల ఆధ్వర్యంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్లను వరంగల్ పోలీసు కమీషనర్ చేతుల మీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు. అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ దొంగతనం కానీ పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల ఆచూకీ సీసీఎస్‌తో పాటు ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు 8226 సిఇఐఆర్ పోర్టల్‌లలో ఫిర్యాదు చేయగా ఇందులో 4931 సెల్ ఫోన్లను గుర్తించి అందులో ఇప్పటి వరకు 3257 సెల్ ఫోన్లను స్వాదీనం చేసుకుని సెల్ ఫోన్ యజమానులకు అందజేయడం జరిగిందని, సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్స్ సిఇఐఆర్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకరావడం జరిగిందని తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడినా వెంటనే సిఇఐఆర్ పోర్టల్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సీఇఐఆర్.గౌ.ఇన నందు బ్లాక్ చేసి సంబందిత పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని పోలీస్ కమీషనర్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ ఏసీపీ భోజరాజు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ, వరప్రసాద్, రఘుపతిరెడ్డి, ఐటి కోర్ హెడ్‌కానిస్టేబుల్ మాధవరావు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ శ్రీనివాస్‌తోపాటు ఐటీ కోర్ సిబ్బందిని పోలీస్ కమీషనర్ అభినందించారు.



# ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాట్మెంటల్ సీనియర్ సెలక్షన్స్

*ప్రభాతవార్త- సుబేదారి:*

హనుమకొండ జేఎంఎస్ గ్రౌండ్స్‌లో ఉమ్మడి వంగల్ జిల్లా బాల్‌బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సీనియర్ బాల్



బ్యాట్మెంటన్ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా బాల బ్యాట్మెంటన్ అసోసియేషన్ సెక్రటరీ బీ.వీరన్న ఓ ప్రకటనలో తెలియ జేశారు. ఈ సెలక్షన్‌ను ఆదివారం ఉదయం 9గంటలకు ప్రారం భమవు తాయని ఆసక్తి కలిగిన క్రీడాకారులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈ నెల 9, 10వ తేదిల్లో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌కు ఉమ్మడి వరంగల్ జిల్లా జట్లను పంపిస్తామన్నారు.

# ప్రజారోగ్యం లక్ష్యంగా వైద్య సిబ్బంది పనిచేయాలి

**ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చూడాలి**

**ములుగు డి.ఎం.అండ్‌హెచ్.ఓ డా. గోపాల్ రావు**

**జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు**

**బదిలీపై వెళ్లిన డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య**

*ములుగు, నవంబర్ 1, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన డా. గోపాల్ రావు మరియు బదిలీపై వెళ్ళిన డా. అప్పయ్య, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. విపిన్ కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్, కార్యాలయం సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులు, ఆర్‌బిఎస్‌కే ప్రోగ్రాం డాక్టర్స్ డెమో ఏఎంఓ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సబ్ యూనిట్ ఆఫీసర్స్, సూపర్ వైజర్లు, ఫార్మసిస్టులు, డిఇఓస్ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. గోపాల్ రావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ లక్ష్యాలను చేరాలంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఆశా వర్కర్‌లు మొదలుకొని వైద్యాధికారుల వరకు అందరూ కలిసి కట్టుగా ఐక్యతతో ఉండి అంకిత భావంతో పనిచేయాలని ఆయన తెలిపారు. ములుగు జిల్లాలో మానవ వనరుల కొరత ఉందని, దీనిపై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన పేర్కొన్నారు. వైద్యశాఖలోని జాతీయ కార్యక్రమాలు అయిన మాత శిశు ఆరోగ్య సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, అసంక్రమిక వ్యాధులు నియంత్రణ, టీబీ కంట్రోల్, కీటక జనిత వ్యాధుల నియంత్రణ మొదలగు కార్యక్రమాల పై దృష్టిని సారించి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నూటికి నూరు శాతం లక్ష్యాలను సాధించాలని తెలిపారు. ములుగు జిల్లాలో నూటికి 70 శాతం పైగా గిరిజన ప్రజలే ఉంటారని వారిని ప్రభుత్వ ఆస్పత్రులలో మాత్రమే కాన్పులు అయ్యేట్లు చూడాలని, బీపీ, షుగర్ మొదలగు అసంక్రమిక వ్యాధులను అరికట్టే భాగంలో 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ పరీక్షలు నిర్వహించాలని వివరించారు. బదిలీపై వెళ్లిన డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అప్పయ్య మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ములుగు జిల్లాలో మానవ వనరుల కొరత ఎక్కువగా ఉన్నప్పటికీని, జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర అధికారుల సహాయ సహకారాలతో ముందుకు పోయామని అన్నారు. ములుగు లో నాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు సిబ్బంది వెన్నంటి ఉండి నన్ను ముందుకు తీసుకుపోయారని చెప్పారు. ప్రజాప్రతినిధులు ఉన్నత స్థాయి అధికారుల సూచనలు నన్ను ముందుకు నడిపించాయని చెప్పారు. నాకు సహాయ సహకారాలు అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. విపిన్, ఐటిడిఏ డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డా. క్రాంతి కుమార్, కుమార్ జిల్లా ప్రాగ్రాం ఆఫీసర్స్ డా. రణధీర్, డా. క్రాంతి కుమార్, కుమార్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్, డా. రణధీర్, డా. శ్రీకాంత్, డా. పవన్, డా.భవ్యశ్రీ, డెమా సంపత్, ఏఎంఓ దుర్గారావు, డిపి ఎమోస్ సాంబయ్య, సంజీవరావు, కార్యాలయ సూపరిండెంట్ విజయ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ గణేష్, సబ్ యూనిట్ ఆఫీసర్స్ వెంకట్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సాంబయ్య, సామ్మఇ, ప్రవీణ్, శమా పర్వీన్, పూజిత, కిరణ్, అనిల్, సతీష్, శరత్, దివ్య, నిఖిల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### -జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

*జనగామ టౌన్, నవంబరు 1 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సూచించారు. జనగామ మున్సిపల్ పరిధిలో చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుతో కలిసి శుక్రవారం పట్టణంలోని 21, 22, 25వార్డులలో సందర్శించి సర్వే తీరును పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ అధికారులనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రొఫార్మాను క్షుణ్ణంగా చదివి ఎలాంటి తప్పులు లేకుండా వివరాలను పొందుపరచాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. ప్రతీ ఇంటిని తప్పనిసరిగా సందర్శించి వివరాలను సేకరించాలని తెలిపారు. మ్యాప్ ఆధారంగా సర్వే చేపట్టాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ అధికారులు, సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నింగినంటిన దీపావళి..

**- డివిజన్ వ్యాప్తంగా సంబురాలు**

**- చెడుపై మంచి సాధించిన విజయం**

**- ఇండ్లల్లో విద్యుత్ దీపాల అలంకరణ**

**- పటాకులు పేల్చి, మిఠాయిలు పంపిణీ**

**- లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు**

*పరకాల, ప్రభాతవార్త, నవంబరు 01:*

దీపావళి సంబురాలను డివిజన్ వ్యాప్తంగా గురు, శుక్రవారం ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సూచికగా, మహిళా శక్తికి ప్రతిరూపంగా, అజ్ఞానమనే చీకటిని పారద్రోలి విజ్ఞానాన్ని ప్రసాధించాలని, సిరి సంపదలు కలగాలని కోరుకుంటూ ప్రజలు ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో దీపావళిని పురస్కరించుకుని పండగ సందర్భంగా ఇండ్లు, వాణిజ్య, వ్యాపార సముదాయాలను విద్యుత్ దీపాలతో, బంతి పూలతో అలంకరించి లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా టపాకులు కాల్చి ఆనందం పంచుకున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

–కిటకిటలాడిన ఆలయాలు...

పరకాల పట్టణంలో వ్యాపారులు లక్ష్మీదేవికి వేదమంత్రోచ్ఛరణల మధ్య పూజలు నిర్వహించారు. ఆలయాలను సందర్శించిన భక్తులు విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పర్వదినాన్ని పురస్కరించుకుని మార్కెట్ కిటకిటలాడాయి. తోరణాల కోసం బంతిపూలు, లక్ష్మీపూజ కోసం కలువ పూలు, మామిడాకులు, చామంతులను పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. బస్టాండ్ చౌరస్తా రోడ్డుకు ఇరువైపులా దుకాణాలతో సందడి నెలకొంది. గుమ్మడికాయలు, అరటి ఆకులు, పూజసామాగ్రీతో వ్యాపారం జోరుగా సాగింది.





# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

*శాయంపేట, ప్రభాతవార్త, నవంబరు 01:*

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శాయంపేట మండలం కొప్పుల, జోగంపల్లి, మైలారం, పత్తిపాక, ప్రగతిసింగారం, వసంతాపూర్, సూర్యనాయక్‌తండా, కాట్రపల్లి, గట్లకానిపర్తి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని తూర్పాలపట్టి కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17శాతం తేమ ఉండాలని పేర్కొన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం ధాన్యంకు మాత్రమే 500 బోనస్ లభిస్తుందని, ఈ విషయంపై రైతులు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, చల్ల చక్రపాణి, పోలెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ మారెపల్లి రవీందర్, కట్టయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి, ఫీల్డ్ ఆఫీసర్ భవాని, మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ గండు రాజమౌళి, ప్రధాన కార్యదర్శి మోరె నరేష్, కుక్కల తిరుపతి, బండారి పైడి, నిమ్మల రమేష్, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.



# మత్స్య కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**- చలివాగులో చేప పిల్లల విడుదల**

*శాయంపేట, ప్రభాతవార్త, నవంబరు 01:*

మత్స్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శాయంపేట మండలం జోగంపల్లి చలివాగు ప్రాజెక్టులో హన్మకొండ మత్స్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మొదటి విడతగా 6లక్షల ఉచిత చేప పిల్లలను ఎమ్మెల్యే నీటిలో వదిలారు. దశలవారీగా మిగతా చేప పిల్లలను తీసుకవచ్చి మత్స్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. మత్స్య కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, చల్ల చక్రపాణి, పోలెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ మారెపల్లి రవీందర్, కట్టయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి, ఫీల్డ్ ఆఫీసర్ భవాని, మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ గండు రాజమౌళి, ప్రధాన కార్యదర్శి మోరె నరేష్, కుక్కల తిరుపతి, బండారి పైడి, నిమ్మల రమేష్, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు గండ్ర దంపతుల పరామర్శ

*శాయంపేట, ప్రభాతవార్త, నవంబరు 01:*

శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన బిల్లా శ్రీనివాస్, ఊకంటి రాజిరెడ్డి, లోకలబోయిన మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ వరంగల్ జడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. అనారోగ్యంతో మృతి చెందిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, పత్తిపాక బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పసుల ప్రవీణ్, ఉపాధ్యక్షుడు వైద్యుల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తుడుం రవీందర్, మాజీ బీఆర్ఎస్ పార్టీ వార్డుమెంబర్లు రూపిరెడ్డి రాజిరెడ్డి, చల్లా సమ్మిరెడ్డి, మాందాడి రాజు, పల్లెబోయిన రామరాజు, బీఆర్ఎస్ పార్టీ శాయంపేట గ్రామ అధ్యక్షుడు గాదె రాజేందర్, మండల యూత్ అధ్యక్షుడు మారెపల్లి మోహన్, కుసుమ రమేష్, పోతుగంటి సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## నియోజకవర్గాల్లో ఓటరు నమోదు శిబిరాల నిర్వహణ

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, నవంబరు 1 ప్రభాతవార్త :*



జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల్లో స్వీప్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ఎన్నికల వ్యవస్థలో ప్రజలు చురుకుగా పాల్గొనడం గురించి అవగాహనకల్పించడమే స్వీప్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. శుక్రవారం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించినట్లు ప్రత్యేకంగా జనగామలోని ఏకశిల డిగ్రీ కళాశాలలో జరిగిన ఓటరు నమోదు శిబిరంలో ఎన్నికల సిబ్బంది పాల్గొని జనవరి 1, 2025నాటికి 18సంవత్సరాలు చేరుకోనున్న విద్యార్థులకు ఫారం-6 దరఖాస్తులను పంపిణీ చేశారన్నారు. జనవరి 1, 2025 అర్హత తేదీకి 18సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారు ఫారం -6ద్వారా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని విద్యార్థులకు వివరించారన్నారు. అలాగే తమ ఓటరు వివరాలలో ఏమైనా సవరణలు లేదా మార్పులు అవసరమైతే ఫారం-8 దాఖలు చేయడం ద్వారా చేసుకోవచ్చని విద్యార్థులకు, పౌరులకు అవగాహన కల్పించారని కలెక్టర్ తెలియచేశారు.

## బీసీ అధికారులపైన కుట్రలు చేస్తే సహించేది లేదు

**- బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్**

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 1 ప్రభాతవార్త :*

బీసీ అధికారులపైన కావాలనే కొందరు కుట్రలు చేస్తున్నారని అలాంటి వాటిని సహించేది లేదని బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసెట్ కన్వీనర్, కేయూ కంట్రోలర్ నరసింహాచారిపైన కొంతమంది కావాలనే బురదచల్లే ప్రయత్నం చేస్తూ అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని అన్నారు. తప్పుడు ప్రచారాలను ఖండిస్తూ ఉన్నత విద్యామండలి చైర్మన్ కిష్టారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఐసెట్‌లో ఎలాంటి అవినీతి అక్రమాలు, కుంభకోణాలు జరగకున్నా కావాలనే కొందరు బీసీ అధికారులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి విష ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. గతంలో ఇప్పుడు ఐసెట్‌కు భిన్నంగా ప్రస్తుత కన్వీనర్ ఏమైనా చెల్లింపులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలిగానీ నీతి నిజాయితీగా అతని సర్వీస్‌లో ఎలాంటి మచ్చలేకుండా అంకిత భావంతో నిబద్ధతతో పనిచేస్తున్నటువంటి బీసీలపై తప్పుడు ప్రచారం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడేసాబ్ కేయూ బీసీ సంఘం ఇన్‌చార్జి నాగరాజు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేను పారదర్శికంగా నిర్వహించాలి

**ఎంపీడీవో పులి వెంకటేశ్వర్లు**

*ఐనవోలు,అక్టోబర్30,ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శికంగా ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా నిర్వహించాలని ఐనవోలు ఎంపీడీవో పులి వెంకటేశ్వర్లు ఎన్యుమ రేటర్లు, సూపర్‌వైజర్లకు సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కార్యదర్శులు,అంగన్వాడి టీచర్ల,సెర్ప్ సీసీలు,ఫీల్డ్ అసిస్టెం




ట్లు,ఐసిడిఎస్ సూపర్‌వైజర్లకు,కారోబార్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.కాగా నర్సింహులగూడెం గ్రామ కార్యదర్శి రాజ్‌కుమార్ కుటుంబ వివరాల సేకరణ షెడ్యూల్‌పై క్లుప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కుటుంబ వివరాల సేకరణకు సంబందించిన విధి విధానాలపై ఎంపీడీవో నివృత్తి చేశారు.ఈ సమావేశంలో ఎంపీవో రఘుపతిరెడ్డి,ఏఎస్‌వో జగన్,సూపరింటెండెంట్ గోదెరా రూపేశ్ ఉన్నారు.

# జిల్లాలో పర్యటిస్తున్న కేంద్ర ఎన్ఎల్ఎం బృందం

**- సంబంధిత అధికారులు సమగ్ర వివరాలు అందించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జాతీయస్థాయి మోనిటరింగ్ బృందం సభ్యులు జనగామ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా ఆయా సంబంధిత అధికారులు సమగ్ర వివరాలు అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల పనితీరును పర్యవేక్షణ బృందం సందర్శించి పరిశీలిస్తున్నందున శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అభివృద్ధి పరిశీలించేందుకు కేరళ రాష్ట్రం తిరువనంతపురంలోని డైరెక్టర్, సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్‌మెంట్, అండ్ డెవలప్మెంట్ నుంచి వచ్చిన జాతీయ స్థాయి మోనిటరింగన బృందం సభ్యులు జుబేద్‌కివీస్, జన్సి లారెన్స్ జిల్లాలోని సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయస్థాయి పర్యవేక్షణ బృందం శుక్రవారం నుంచి ఈనెల 8వ తేదీ వరకు జిల్లాలో పర్యటించి సుమారు 12కేంద్ర అభివృద్ధి పథకాల పనితీరును పరిశీలించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని జనగామ జిల్లాలో చేపడుతున్న గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని సెంటర్ ఫర్‌రూరల్ మేనేజ్మెంట్ అండ్ డెవలప్మెంట్ (సీఆర్ఎం) తిరువనంతపురం, కేరళ డైరెక్టర్‌ను ఆదేశించి ఉన్నారని, అందుకుగాను కేంద్ర బృందం జిల్లాలోపర్యటించ నున్నదన్నారు. జిల్లాలో నాలుగు మండలాలైన జనగామ, దేవరుప్పుల, స్టేషన్‌ఘన్‌పూర్, కొడకండ్ల మండలాల్లో ఒక్కో మండలంలో ఐదు గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని, 20గ్రామపంచాయతీలలో 10గ్రామపంచాయతీలను తప్పక సందర్శించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, దీనదయాళ్ అంత్యోదయ యోజన, ఆసరా పెన్షన్లు, ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన పథకం కింద వాటర్‌షెడ్లు, చెక్‌డ్యాంలు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్‌యోజన పథకం కింద పంచాయతీరాజ్‌శాఖ రహదారులు డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మోడరైజేషన్ కింద చేపట్టిన అభివృద్ధి పథకాలను పర్యవేక్షిస్తున్నందున సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణలో చేపడుతున స్పందున సహకరించాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ డిప్యూటీ సీఈవో సరిత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వసంత, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారులు శ్రీనివాస్, చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, జిల్లాపంచాయతీ అధికారి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## నేటి కులగణనపై జిల్లాస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

**- డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కులగణనపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ ఆదేశానుసారం నేడు (శనివారం) జనగామ జిల్లాకేంద్రంలో నిర్వహించే జిల్లాస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈసందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని సూర్యాపేట రోడ్డులోగల భ్రమరాంబ ఫంక్షన్‌హాల్‌లో శనివారం మధ్యాహ్నం 2గంటలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై పెద్దల దిశా నిర్దేశం ఉంటుందని పేర్కొన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి వరంగల్ ఎంపీ కడియం కావ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జిలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, సింగపురం ఇందిర పాల్గొంటారన్నారు. జిల్లా కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నాయకులు, డీసీసీ కమిటీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి, బ్లాక్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, మండల కమిటీ, పాక్స్ కమిటీ, పట్టణ కౌన్సిలర్లు, తాజా మాజీ జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, తాజామాజీ సర్పంచ్‌లు, పట్టణ వార్డు అధ్యక్షులు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

*బచ్చన్నపేట, నవంబరు 1 ప్రభాతవార్త :*

ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్ తనిఖీ నిర్వహించారు. ధాన్యం కొనుగోలు నిర్వాహకులు సమస్యలు తెలుపగా అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్ డీఎం సివిల్‌సప్లయ్‌తో మాట్లాడి వెంటనే మూడు లారీలు పంపించి కాంటా వేసిన ధాన్యాన్ని మిల్లకు తరలించాలని ఆదేశించారు. వారివెంట తహీసల్దారు ఎన్‌టీ ప్రకాశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## దయాకర్‌రావుపై కేసు నమోదు చేయాలి

*పాలకుర్తి, నవంబరు 1 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితోపాటు కాంగ్రెస్‌పార్టీ నియోకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిపై సిగ్నేచర్ స్టూడియో యాంకర్‌గా పనిచేస్తున్న ఉపేందర్ తో అనుచిత వ్యాఖ్యలు చేయిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్ లావుడ్య భాస్కర్‌నాయక్‌లు పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు అవినీతి రహిత సేవలు అందించి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందించాలని ధృఢ సంకల్పంతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి అహర్నిశలు కృషిచేస్తుంటే మాజీ మంత్రి దయాకర్‌రావుకు గిట్టకపోవడంతో సిగ్నేచర్ స్టూడియోలో పనిచేస్తున్న ఉపేందర్‌ను పావులా వాడుకుంటూ విమర్శలు చేయిస్తున్నాడని తెలిపారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితోపాటు నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డిలను టార్గెట్ చేసుకొని రుజువులేని ఆరోపణలు చేయిస్తూ ప్రజలను రెచ్చగొట్టే విధంగా దయాకర్‌రావు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. శాంతిభద్రతల ఉల్లంఘనకు కుట్రలు చేస్తున్న మాజీమంత్రి దయాకర్‌రావు తోపాటు ఉపేందర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసునమోదు చేసి అరెస్టుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ల ఆదినారాయణ, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగంకుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరుభార్గవ్, పాలకుర్తి మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనె మహేందర్‌రెడ్డి, వల్మిడి గ్రామ పార్టీ అధ్యక్షుడు నీరటి చంద్రయ్య, నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎంహెచ్ఓ

*జనగామ టౌన్, నవంబరు 1 ప్రభాతవార్త :*



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా కె.మల్లికార్జునరావు శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందచేశారు.

జనగామ



వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## జాతీయ స్థాయి వాలీబాల్‌పోటీలకు ఎంపికైన కొత్తపల్లి ఆశ్రమ విద్యార్థి

**-విద్యార్థి వరుణ్‌తేజ్‌ను అభినందించిన కొత్తపల్లి హెచ్.ఎం.నర్సింహారావు సిబ్బంది**

*దుమ్ముగూడెం,ప్రభాతవార్త ::*



దుమ్ముగూడెం మండలంలో కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న వరుణ్‌తేజ అనే విద్యార్థి అండర్ 17లో జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు పాల్గొనేందుకు ఎంపిక అయ్యాడు. కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పూసం వరుణ్‌తేజ అనే విద్యార్థి ఇటీవల జరిగిన అండర్ -17లో జరిగిన వాలీబాల్ పోటీల్లో జిల్లా స్థాయిలో రాణించారు. అతని ప్రతిభను చూసి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేయగా ఇటీవల కరీంనగర్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో ఆ విద్యార్థి ఉత్తమ ప్రతిభను కనపరిచారు. దీంతో నవంబర్ 6,7,8 తేదీలలో తమిళనాడులో జరిగే జాతీయ స్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీలకు పూసం వరుణ్‌తేజ్‌ను అధికారులు ఎంపిక చేశారు. జాతీయ స్థాయిలో ఎంపిక కావడం పట్ల పాఠశాల హెచ్.ఎం పూనెం నర్సింహారావు, పలువురు సిబ్బంది వరుణ్‌తేజను అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా రాణించి కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలకు మంచిపేరును తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## ప్రభుత్వ పాఠశాలలో సంతోషకరమైన అభ్యసనం

**-కాంప్లెక్స్ నోడల్ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు**

*దుమ్ముగూడెం,ప్రభాతవార్త ::*

విద్యార్థులకు సంతోషకరమైన అభ్యసనంకావాలంటే తప్పనిసరిగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదవాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని నర్సాపురం కాంప్లెక్స్ నోడల్ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలో వడ్డుగుంపు, రామారావుపేట పాఠశాలలను రిసోర్స్ పర్సన్స్ జీ.దుర్గారావుతో కలిసి శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మమేకం అయ్యి వారి యొక్క అంతర్గత సామర్థ్యాలను సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులచే తరగతి అభ్యసన సామర్థ్యం తెలుసుకుని పాఠాలు చదివించడం, డిక్టేషన్‌లు రాయించడాన్ని ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఐటీసీ ఎమ్మెస్కే నిర్మించిన ప్రహారీ గేటు, మరుగుదొడ్లు పిల్లల హ్యాండ్ వాష్ ఉపయోగకరంగా ఉన్నాయని స్వచ్ఛంద సంస్థలు పాఠశాలలను దత్తత తీసుకుని మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం పాఠశాల సిబ్బంది విద్యార్థులు, గ్రామస్తులు బెక్కంటి శ్రీనివాసరావును సన్మానించారు. పాఠశాల హెచ్ఎంలు జ్యోతి, ధనలక్ష్మి, పలువురు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలు చేయాలి

*దుమ్ముగూడెం,ప్రభాతవార్త ::*

రైతులు తాము పండించిన పంటలకు మద్దతు ధర అందేలా స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను ప్రభుత్వం అమలు చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ ప్రజాపంద అనుబంధ సంఘ రైతు సంఘం ఏఐపీకేఎస్ మండల కమిటీ ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఆ సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు సున్నం వీరభద్రం, డివిజన్ నాయకుడు సాయన్న ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండల తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్‌కు శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో రైతు సమస్యలపై ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. స్వామి నాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు రైతులు పండించిన పంటలకు సమగ్ర ఖర్చుల ప్రాతిపదికన మద్దతు ధరలు ప్రకటించాలని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను పెంచి వాటి పనితీరును వేగవంతం చేయాలని, దళారుల అక్రమ దోపిడిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. ఆ సంఘం నాయకులు రామిచిట్టి, పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

నర్సంపేట, నవంబర్ 1, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశ మాజీ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ 40వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ మన దేశానికి అందించిన సేవలు మరువలేనివని తన చివరి రక్తపు బొట్టు వరకు దేశ అభివృద్ధికి అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, కౌన్సిలర్ ఎలకంటి విజయకుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రయాకుబ్‌రెడ్డి, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు కొలువుల వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి



రవి, వరంగల్ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు ఎండి. మసూద్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ అయాజ్‌ఖాన్, నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, నర్సంపేట బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఆడెపు రమా, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మబాయి, నర్సంపేట పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షుడు ముత్తినేని వెంకన్న,మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్, మేరుగు సాంబయ్య, నర్సంపేట పట్టణ కార్యదర్శి నాడెం నాగేశ్వర్, మోటం రవికుమార్, నర్సంపేట ఓబీసీ ఉపాధ్యక్షుడు ఒర్సు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

**చెన్నారావుపేటలో....:**

భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు చెన్నారావుపేటలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి వీరారెడ్డి, కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, నన్నెబోయిన రమేష్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, సంపత్‌రెడ్డి, బండి హరీష్, అమిరోద్దీన్, భాస్కర్‌నాయక్, మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## దీపావళి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, నవంబర్ 1, ప్రభాతవార్త



హన్మకొండలోని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు.

## మిని స్టేడియం నర్సంపేటలో కబడ్డీ కోర్టు నూతన ఫ్లడ్ లైట్ల ఏర్పాటు

**- ప్రారంభించిన డా.పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్**

నర్సంపేట, నవంబర్ 1, ప్రభాతవార్త



మిని స్టేడియం నర్సంపేట అభివృద్ధి కొరకు గత కొన్ని రోజుల క్రితం వివిధ క్రీడా సంఘాల విజ్ఞప్తిని స్వీకరించిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి త్వరగా స్పందించి స్టేడియం అభివృద్ధిలో భాగంగా నర్సంపేట మున్సిపాలిటీ ద్వారా మినీ స్టేడియంలోని కబడ్డీ కోర్టుకు ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఫ్లడ్ లైట్ల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకున్న వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ ప్రొఫెసర్ ఇన్ ఫిజిక్ ఎడ్యుకేషన్ ఎస్ఆర్ యూనివర్సిటీ వరంగల్ డా.పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు 18వ వార్డు కౌన్సిలర్ బత్తిని రాజేందర్ గార్లను ఫ్లడ్ లైట్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి వారి యొక్క చేతుల మీదుగా ఫ్లడ్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా పుల్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేట స్టేడియం అభివృద్ధికి క్రీడాకారుల అభివృద్ధి సహాయ సహకారాలు అందిస్తున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ జోనాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మిని స్టేడియంలో సౌకర్యాలు ఏర్పాటు చేసి అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరుతూ మిని స్టేడియం అభివృద్ధికి, క్రీడాకారుల అభివృద్ధి కొరకు జిల్లా యువజన క్రీడల అధికారిని టివిఎల్ సత్యవాణి మంచి కార్యాచరణతో ముందుకు వెళుతున్నారని వారిక క్రీడా సంఘాల నుండి స్టేడియం, క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తోడ్పాటును అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బత్తిని రాజేందర్, సహాయ కార్యదర్శి అథ్లెటిక్స్ కోచ్ ఈసాల లక్ష్మయ్య, స్టేడియం కబడ్డీ ఇంచార్జి కోచ్ యాట రవికుమార్, మదిరాజ్, అథ్లెటిక్స్ కోచ్ ఉరుసుల శేఖర్‌యాదవ్, స్టేడియం కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

చెన్నారావుపేట, నవంబర్ 1, ప్రభాతవార్త

ఈనెల ఆరు నుంచి చేపట్టే ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపిడివో శ్రీవాణి తహసీల్దార్ ఫణికుమార్‌లు అన్నారు. సామాజిక ఆర్థిక సర్వేలో భాగంగా మండలస్థాయిలో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం చేపట్టారు. సర్వేలో పొందుపరిచిన అంశాలు, ప్రభుత్వం జారీ చేసిన నియమనిబంధనలు వంటి అనేక అంశాలపైన చర్చించారు. నిర్దేశించిన గడువులోపు సర్వే పూర్తి చేయాలని సర్వే పూర్తి అయ్యేంత వరకు సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ఎంపివో శ్రీధర్‌రాజు, పశువైద్యాధికారి డా.మాంజిలాల్, ఈసీ కిషోర్, మిషన్ భగీరథ ఏఇ రణదీర్, పంచాయతీరాజ్ ఏఈ సృజన్‌కుమార్, ఏఓవోలు, పంచాయతీ కార్యదర్శులు ఎన్యూమరేటర్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసి 105వ ఆవిర్భావ దినోత్సవం

నర్సంపేట, నవంబర్ 1, ప్రభాతవార్త



స్థానిక ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం సివిల్ సప్లై గోదాంలో వ్యవసాయ మార్కెట్ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేసి అనంతరం మాట్లాడుతూ ఏఐటియూసి బొంబాయి నగరంలో ఆవిర్భవించిన ఇప్పటికి 105 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా అన్ని రంగాల్లో పనిచేయుచున్న సంఘటిత, అసంఘటిత కార్మికులు వేడుకలు నిర్వహించారు. ఏఐటియూసి ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి ప్రాణత్యాగాలను చేసి సంపాదించుకున్న 44 చట్టాలను కేంద్ర ప్రభుత్వం వాటిని నాలుగు కోడ్లుగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చడం జరిగింది. కార్మికులకు ఉండబడిన హక్కులను కాలరాస్తూ శ్రమదోపిడికి గురువుతున్న ఆర్టీసి కార్మికులు 8గంటలకు పని విధానముకు 12 గంటలు పని చేస్తూ కార్మికులకు శ్రమకు తగ్గ పలితములు ఇవ్వాలని వీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26వేల రూపాయలను ఇవ్వాలని అసంఘటిత రంగాల కార్మికులకు రావాల్సినటువంటి సంక్షేమ పథకాలు కనీస వేతనం కార్మికులకు బోనస్ గ్రాట్యీటీ ఇన్సూరెన్స్ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కే.నరసింహ, బి. కిషోర్, ఎం. మహేందర్, ఏ.నాగులు, కనుకమల్లు, రవి, కే.కుమార్, కే. మల్లయ్య, బి.కుమార్, టి.కుమార్, టి.వీరస్వామి, ఏం, రవి, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా టీషర్టుల పంపిణి

చెన్నారావుపేట, నవంబర్ 1, ప్రభాతవార్త



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా క్రీడాకారులతో టిషర్టు లను అందించారు. 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో అండర్-14 అండర్- 17 విభాగాలలో బాలబాలికలకు కబడ్డీ కోకో వాలీబాల్ పోటీలు వరంగల్ హెడ్ క్వార్టర్‌లో ఓ సిటి గ్రౌండ్‌లో ఈ నెల 5, 6న జరుగనున్నాయి. ఈ మేరకు చెన్నారావుపేట నెక్కొండ మండలాల జోన్లకు సంబంధించి ఆటల పోటీలకు ఎంపికైన 144 మంది క్రీడాకారులకు సొసైటి మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి, ముందుకు వచ్చారు. దీంతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్ఫూర్తితో ఎమ్మెల్యే చేతుల మీదుగా టీషర్ట్లు బహూకరించారు. మాజీ ఎంపిపి బాదావత్ విజేందర్, ప్రభుత్వ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వీ.స్వప్న, కే.సుదాకర్, జి.బిక్షపతి, కే.నర్సింహరాములు, జి.వెంకన్న, జీ.టాకూర్‌లు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేయాలి

**-టీఎస్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ అంబటి శ్రీనివాస్**

నర్సంపేట, నవంబర్ 1, ప్రభాతవార్త



ఈ నెల 3వ తేది ఆదివారం హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లోని నరేళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల గర్జన సభను జయప్రదం చేయాలని వాల్ పోర్టర్లను అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ తరహాలో ఈ ఉద్యమాన్ని కూడా ఉధృతంగా నడపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ యొక్క గర్జన విజయవంతం కోసం నర్సంపేట డివిజన్ టిజాక్ కమిటి. మహిళా కమిటీ అన్ని మండలాల కమిటీలతో 3ఆనాడు ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారులందరు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యాలో పాల్గొని విజయవంతం చేయాలని అంబటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిజేఏసీ డివిజన్ ముఖ్య సలహాదారులు షేక్, జావిద్, నర్సంపేట డివిజన్ జేఏసీ కన్వీనర్ గంటి రామచందర్, డివిజన్ కోఆర్డినేటర్ బోనగాని రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రటరి సాంబరాతి మల్లేశం, డివిజన్, మహిళా కోఆర్డినేటర్, రామగిరి, మాధవి, కాసాని, పద్మ, మాటేటి రజిత, బొట్ల సరోజన మట్టేవాడ సుజాత, ఎర్ర జగన్ మోహన్‌రెడ్డి, సోల్తి సాయికుమార్, కళ్లెపల్లి ప్రణయ్‌మాదిగ, తేజావద్యాసునాయక్, జగన్‌నాయక్, గంటి సంజీవ, రాజశేఖర్, పండుగ శ్రీనివాస్, మోడం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్లీనరీ సమ్మేళనం కరపత్రాల ఆవిష్కరణ

చెన్నారావుపేట, నవంబర్ 1, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల కేంద్రంలో ధర్మసమాజ్ పార్టీ మొదటి ప్లీనరీ-కార్యకర్తల మహా సమ్మేళనం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమ్మేళనం నవంబర్ 3న ఆదిభట్ల హైదరాబాద్‌లో జరగనున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అలువాల శ్రీనివాస్, మంతెన బాబు, పసునూరి సామెల్, కేశపాక వంశీ, సుంకరి రాజు, బొమ్మకంటి సందీప్, పందిర్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలు విఫలం

**-సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రిహాజ్ అహ్మద్**

**-తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య**

*భూపాలపల్లి, నవంబర్ 1, (ప్రభాతవార్త*




భూపాలపల్లి పట్టణంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి కార్మిక సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రియాజ్ హైమద్, కో-కన్వీనర్ ఐ కృష్ణ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కోంటున్నారని, సింగరేణి ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన అమలు పరుచుకపోగా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ఏఐటియుసీ, ఐఎన్టియుసీ సంఘాల నాయకులు మర్చిపోయి తమ హార్థిక సభ హామీల కోసమే పని చేస్తుందని, ముఖ్యంగా మందమర్రి, భూపాలపల్లితో పాటు కొన్ని ఏరియాలలో గుడికమిటీ అకౌంట్పై యూనియన్ చందా(కార్మికుల సభ్యత్వం)రికవరీ వెంటనే నిలిపివేయాలన్నారు. కార్మికుల జీతాల నుండి ఏఐటియుసీకి సభ్యత్వ రుసుము పేరుతో కార్మికుల జీతల నుండి క్రమపద్ధతిలో రికవరీ చేసి ఇస్తున్న అధికారులపై సీరియస్ చర్యలు తీసుకోవాలని, సింగరేణి మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక కోరుకుంటూ డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. గత పది సంవత్సరాల కాలం నుండి మెంబర్షిప్ రికవరీ అన్నది పేమెంట్ రికవరీ ద్వారా బంద్ అయ్యిందని అన్నారు. తామంతా కూడా కార్మికుల వద్ద ఆథరైజేషన్ తీసుకుని బ్యాంకు ద్వారా బ్యాంకులో సభ్యత్వం రికవరీ చేసుకుంటున్నామని అన్నారు. కానీ మందమర్రి ఏరియా భూపాలపల్లి ఏరియాలో ఎవరో ఆన్లో లిస్టు ఇస్తే ఆ లిస్ట్ తీసుకొని కార్మికులను బెదిరించి కొందరి వద్ద సంతకాలు, కొందరిని పెట్టకుండా రికవరీ చేయించే దందాకు కొందరు అధికారులు మందమర్రి, శ్రీరాంపూర్, భూపాలపల్లి ఏరియాలో అక్రమంగా గుడి పేరుతో రికవరీ చేసి ఏఐటియుసీకి డబ్బులు ఇస్తున్నట్లు ఆరోపించారు. కార్పెట్ అనుమతి లేకుండా ఇది అక్రమం, అన్యాయం అని తక్షణమే ఇది ఆపాలని అన్నారు. కొంతమంది ఆఫీసర్లు లోకల్గా మేనేజ్ చేసుకొని దందా చేస్తున్నారని అన్నారు. అక్రమ రికవరీని ఆపాలని, ఉదాహరణకు భూపాలపల్లిలో 5,300పై చిలుకు కార్మికులు ఉండగా 4,600కార్మికుల సంఖ్య లిస్ట్ తయారు చేసి రికవరీకి సిద్ధంగా ఉందని, తక్షణమే కార్మికుల వేతనాల నుండి పేమెంట్ రికవరీని ఆపాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా భూపాలపల్లి ఏరియాలో ఏఐటియుసీ ముఖ్య నేత గత తొమ్మిది సంవత్సరాల కాలం నుండి షైట్ డ్యూటీ మాత్రమే చేస్తున్నారన్నారు. ఇతని పట్ల కొంతమంది అధికారులు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అంతరాయం ఏంటని, అతని డిసిగ్నేషన్ ప్రకారం పనిచేయాల్సి ఉండగా తను మాత్రం రాత్రి డ్యూటీ తప్ప వేరే డ్యూటీ చేయడం లేదన్నారు. ఇట్టి విషయాలలో కార్మిక వర్గం గనుల పైన ఆ యూనియన్ నాయకులను నిలదియాలని ప్రత్యేక పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని కోరుతుననట్లు తెలిపారు. సమావేశంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు నీరటి రాజన్న, పోచమల్లు, బత్తిని సుదర్శన్, దాసరి జనార్ధన్, కాసర్ల ప్రసాద్ రెడ్డి, పోతుల నరసయ్య, ఇ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జీఎస్సార్

*భూపాలపల్లి, నవంబర్ 1, (ప్రభాతవార్త*



భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలతో పాటు తెలుగు ప్రజలందరికీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కారు చీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్లుగా ప్రజల కష్టాలను తరిమేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరి చీకట్లను చెరిపివేసే దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు తేవాలని అన్నారు.

## భగత్‌సింగ్ కాలనీలో దీపావళి వేడుకలు

**-ఇంటి నెంబర్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేసిన కాలనీ వాసులు**

*భూపాలపల్లి, నవంబర్ 1, (ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సర్వే నెంబర్ 280లో భగత్ సింగ్ కాలనీకి చెందిన ప్రజలు దీపావళి వేడుకను ఘనంగా నిర్వహించుకున్నారు. చెడుపై మంచి సాధించిన సందర్భంగా చేసుకునే దీపావళి పండుగను పురస్కరించుకొని భగత్‌సింగ్ కాలనీలోని ప్రజలు సంతోషంగా వేడుకలను నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా భగత్‌సింగ్ కాలనీవాసులు ఎండి.యాకుబ్ పాషా, శేషగిరి, కొట్టకోళ్ల భారతిలు మాట్లాడుతూ..ప్రభుత్వం పేద ప్రజలు వేసుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్ ఇవ్వాలని, మంచినీటి వసతులు కల్పించాలని కోరారు. ఇందిరమ్మ పథకం కింద అందరికీ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. గత రెండు సంవత్సరాలుగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలు వేసుకున్న ఇండ్లకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయుసీ ఆవిర్భావం వేడుకలు

*భూపాలపల్లి, నవంబర్ 1, (ప్రభాతవార్త*



కెటికె ఫైవ్ ఇంక్లైన్‌లో ఏఐటియుసీ 105వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఏఐటియుసీ కెటికె ఫైవ్ ఇంక్లైన్ ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి అధ్యక్షతన ఏఐటియుసీ పతాకాన్ని ఆవిష్కరించారు. అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఎండి ఆసీఫ్ పాషా, ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతిలు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో ఏఐటియుసీ కీలక పాత్ర పోషించిన చరిత్ర ఘనమైనదని అన్నారు. 104సంవత్సరాల చరిత్ర కలిగిన కార్మిక సంఘం దేశంలో ఉన్న పలు రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్య పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉన్న సంఘంగా ఏఐటియుసీ నిలిచిందని, అందుకే మళ్లీ సింగరేణిలో గుర్తింపు సంఘంగా కార్మికులు గెలిపించుకున్నారని చెప్పారు. వి.ఆంజనేయ నాయక్, పి.నారాయణ మూర్తి, కే.తిరుపతి రెడ్డి, యు.కుమార స్వామి, ఎన్.నాగేంద్రబాబు, ఎన్ సత్తి, వి.రాజేందర్, టి.రమేష్, అఖిల్, ఏ.స్వామి, జి.భీమేష్, సిహెచ్ రామచందర్, వంశీ, ప్రవీణ్, రాజేష్, కుమార్, రాజు, మోతీలాల్, రమేష్, గౌతమ్, సిసింద్రి, రథం తదితరులు పాల్గొన్నారు.

## గణపురంలో దొంగల హల్చల్

**రెండిండ్లలో చోరీ**

*గణపురం, నవంబర్ 1, (ప్రభాతవార్త*



గణపురం మండలకేంద్రంలో గురువారం అర్ధరాత్రి దొంగలు తాళం వేసి ఉన్న ఇంట్లో హల్చల్ చేశారు. మండలకేంద్రంలోని ఐబి అతిథి గృహం నుండి మండల్ రోడ్డుకు వెళ్లే రహదారి సమీపంలోని షేక్ చోటెమియా, షేక్ సీలం ఇండ్లలో చోరీకి పాల్పడ్డారు. ఈరెండు కుటుంబాలకు సంబంధించిన అందరూ బ్రతుకుదెరువు కోసం ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రికి వెళ్లారు. ఈక్రమంలో రెండు ఇండ్ల తాళాలు పగలగొట్టి దొంగలు ఇంట్లోకి ప్రవేశించి ఇంట్లోని బీరువాలను కూడా పగలగొట్టారు. సామాగ్రిని చిందర వందర చేశారు. దొంగతనం జరిగిన విషయాన్ని తెలుసుకున్న భూపాలపల్లి డిఎస్పీ అవిరేనేని సంపత్ రావు, చిట్యాల సిఐ దగ్గు మల్లేషన, గణపురం ఎస్సై రేఖ అశోక్‌లు దొంగతనం జరిగిన ఇండ్లను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. క్లూస్ టీంని రంగంలోకి దించి నాలుగు గంటల పాటు వేలిముద్రలు సేకరించారు. దొంగతనం జరిగిన ఇరు కుటుంబాలకు సంబంధించిన వ్యక్తులు వస్తే గాని ఇంట్లో జరిగిన దొంగతనంపై పూర్తి సమాచారం తెలిసే అవకాశం ఉంది. మండలకేంద్రంలో జరిగిన దొంగతనాన్ని సవాల్‌గా తీసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంజెపి గురుకులంలో విద్యార్థినీల సంబరాలు

*గణపురం, నవంబర్ 1, (ప్రభాతవార్త*

గణపురం మండలంలోని గాంధీనగర్ మహాత్మ జ్యోతిబాపూలే బిసి సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులు కాస్మోటిక్, డైట్ ఛార్జీలు ప్రభుత్వం పెంచినందున ప్రధాన ఉపాధ్యాయులు ఏ.స్వప్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు స్వప్న, విద్యార్థులు తమకు ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డైట్, కాస్మోటికల ఛార్జీలు ప్రభుత్వం పెంచినందున హర్షం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డికి, డి.సిఎం భట్టి విక్రమార్క, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇకనుంచి నాణ్యమైన, రుచికరమైన భోజనం అని ఆశాభావం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఆశయాల మేరకు పరీక్ష ఫలితాలలో మంచి మార్కులు సాధించి తెలంగాణ ఖ్యాతిని దేశానికి చాటుతామని విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో ఏటిపి.తిరుపతమ్మ, డిడబ్ల్యు సౌజన్య, పిఈటి కళ్యాణి, హెచ్ఎస్ ప్రణయ, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## అవార్డులు అందుకున్న అలకనంద

*మల్హర్‌రావు, నవంబర్ 1, (ప్రభాతవార్త*



రాష్ట్ర రాజధాని హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో ఖమ్మం కెఎన్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి నృత్య ప్రదర్శన పోటీలలో మండలం లోని అన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వర్ధమాన నృత్య కళాకారిణి కుమారి బానోత్ అలకనంద రాథోడ్ తన నృత్య ప్రదర్శనతో అందరిని ఆకట్టుకుని జాతీయస్థాయి లెజెండ్ మరియు సీతార్ రెండు అవార్డులకు అందుకోవడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ తెలంగాణ సంఖ్య శాస్త్రవేత్త పద్మశ్రీ అవార్డు గ్రహీత దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. కార్యక్రమంలో కెఎన్డి ట్రస్ట్ ఛైర్మన్ చీమల కోటేశ్వరమ్మ, ప్రముఖ హాస్య నటుడు జబర్దస్త్ వెంకీ మంకీ, కవి గాయకులు ఎస్వీఆర్ వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్రగడ్డ రవి కుమార్ గౌడ్, అవదానుల హరిప్రసాద్, భూపాలపల్లి జిల్లా సీనియర్ డాన్స్ మాస్టర్ అధ్యక్షులు దుర్గం రమేష్, ఎస్‌సిసిఎల్ కొండి కుమార్, స్వర మధురిమ కల్చరల్ అకాడమీ ఖమ్మం అధ్యక్షులు ఇసనపల్లి నరేష్, సీనియర్ గాయకులు మల్లికార్జున్, చెరుకూరి రాజి, గోల్డ్‌మ్యాన్ సూర్యభాయ్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్‌లను రికవరీ చేసిన భూపాలపల్లి పోలీసులు

*భూపాలపల్లి, నవంబర్ 1, (ప్రభాతవార్త*



పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను భూపాలపల్లి పోలీసులు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిష్టర్ పోర్టల్ సహాయంతో అతి తక్కువ సమయంలో గుర్తించి బాధితులకు అప్పగించినట్లు సిఐ నరేష్ కుమార్ తెలిపారు. కొత్తపల్లి రమణయ్య, ఊరెళ్ల దేవక్క, వి.ఉప్పలయ్యల సెల్‌ఫోన్లను మిస్సవ్వగా అట్టి వివరాలను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్ నెంబర్‌ను వెబ్‌సైట్‌లో వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరిచి ముగ్గురి ఫోన్‌లు రికవరీ చేసి వారికి అందించినట్లు తెలిపారు. ఈసందర్భంగా సిఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ..ప్రజలు తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు నమోదు చేసిన తరువాత వారి సెల్‌ఫోన్‌ను పట్టుకోవడం జరుగుతుందని, ఈసాంకేతికతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# బ్రహ్మసూత్రంగల శివాలయంలో ఘనంగా ప్రారంభమైన కార్తిక మాసోత్సవాలు

**-కార్తికమాసోత్సవాలకు ముస్తాబైన శ్రీభవాని సమేత రామలింగేశ్వరస్వామి**

**-భక్తుల కొంగు బంగారంగా పేరొందిన బ్రహ్మసూత్రం గల శివాలయం**

**-ఈనెల 30వరకు ఘనంగా కార్తిక మాస ఉత్సవాలు**

గార్ల, నవంబర్1 (ప్రభాతవార్త):



గార్లమండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ భవానిసమేత రామలింగేశ్వరస్వామి కొలువైన శివాలయంలో కార్తికమాసం ఉత్సవాలలో ఆలయం అంతా భక్తులతో సందడిగా శివనామ స్మరణాలతో మారుమ్రోగుతుంది. ఈనెల 01వతేది నుండి 30వతేది వరకు కార్తిక మాసోత్సవాలు ఆలయంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు, కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈనెల15న శుక్రవారం కార్తిక పౌర్ణమి సందర్భంగా రాత్రి 7గంటలకు ఆలయంలో అంగర ంగ వైభవంగా జరిగే శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆలయాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్ది, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వంశపారంపర్య



అర్చకులు నంగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ తెలిపారు. కార్తికపౌర్ణమి సందర్భంగా వేకువజామున 5గంటల నుండియే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరుగుతాయి. సాయంత్రం 7గంటలకు శ్రీభవానిసమేత రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా భక్తిశ్రద్దలతో నిర్వహించబడుట ప్రతి యేటాలాగే ఆనవాయితీగా వస్తున్నది. ప్రతి సంవత్సరం దీపావళి వెళ్ళిన మరుసటిరోజు నుంచి అతి పవిత్ర కార్తికమాస ం ప్రారంభం అవుతుంది. శివునికి ప్రీతిపాత్రమైన మాసం కార్తికమాసమేనని వేదపండితులు చెపుతుంటారు. ఈకార్తికమాసమంతా భక్తులు హరహరమహాదేవ శంభోశంకర అంటు శివనామాన్ని జపిస్తు శివాలయాలలో పూజలు నిర్వహిస్తారు. హరిహారాదులకు ప్రీతిపాత్రవంతమైన మాసంలో భక్తజన కోటి యావత్తు భక్తిశ్రద్దలతో కఠిన నిష్టతో చేసే నోములు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. ఈకార్తికమాసంలో శివభక్తులు మడి కట్టుకుని శివాలయాలలో పూజలు చేస్తు ఒక్కపొద్దులు ఉంటు కూరగాయలతోనే భోజనాలు చేస్తారు. స్థానికంగా భవానిసమేత రామలింగేశ్వరస్వామి బ్రహ్మసూత్రం గల శివాలయంగాను, మహిమగల స్వామిగా భక్తులకొంగు బంగారంగా ఎంతో పేరొందిన ఆలయంగా చెప్పుకుంటారు. కార్తికమాస పూజా కార్యక్రమాలు: ఈనెల 1న శుక్రవారం ఉ.5గం.ల నుండి స్వామివారికి గోత్రనామార్చనలతో రుద్రాభిషేకాలు, సా.గం.6:30లకు ఆకాశ దీపారాధన ప్రారంభం. 4న సోమవారం ఉ.గం.5ల నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు నిర్వహించబడును. 5న మంగళవార ం నాగులచవితి సందర్భంగా మహదేవుడికి రుద్రాభిషేకాలు, జోడనాగుల విగ్రహ ప్రతిష్ట ఆలయంలో నిర్వహించబడును. 8న శుక్రవారం స్వామివారికి విశిష్ట అభిషేకాలు, అమ్మవారి మూలవిరాట్‌కు గాజులతో అలంకరణ, పూజలు జరుగును. 11న సోమవారం స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం. 12న మంగళవారం స్వామివారికి రుద్రాభిషేకం, కాలభైరవ అభిషేకం జరుగును. 15న శుక్రవారం కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని తెల్లవారు జామున 5గంటల నుండి స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, సాయంత్రం 7గంటలకు శ్రీభవాని సమేత రామలింగేశ్వరస్వామి (ఉత్సవవిగ్రహాలు)కి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించబడును. 18న సోమవారం స్వామివారికి రుద్రాభిషేకాలు, 19న మంగళవారం సంకటహర చతుర్ధి గణపతికి గరికపూజ, అభిషేకాలు. 21న గురువారం శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో శ్రీసుబ్రమణ్యేశ్వరస్వామివారికి ప్రత్యేకఅభిషేకాలు నిర్వహించబడును. 23న శనివారం శనిదోష పరిహారార్ధం స్వామివారికి నువ్వులనూనేతో తైలాభిషేకం. 25న సోమవారం ఉ.గం.5లకు స్వామివారికి అభిషేక కార్యక్రమాలు, సా.గం.6ల నుండి దీపోత్సవం కార్యక్రమం. 26న మంగళవారం ఏకాదశి సందర్భంగా గ్రహదోష పరిహారార్ధం అఘోర పాశుపదం పంచదారతో అభిషేకం నిర్వమించబడును. 29న శుక్రవారం స్వావారికి అమ్మవారలకు, అన్ని దేవతామూర్తులకు 108బిందెలతో భక్తులచే జలాభిషేకం నిర్వహించబడును. 30న శనివారం మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి అన్నాభిషేకం, సాయంత్రం మహిళలచే వడిబియ్యం కార్యక్రమం నిర్వమించబడును. కార్తికమాసంలో ఉదయంవేళలో శ్రీభవాని సమేత రామలింగేశ్వరస్వామి (శివలింగం)పై సూర్యభగవానుని సూర్యకిరణాలు పడటం విశేషం. ఈమాసంలో ప్రతిసోమవారాలలో స్వామివారికి పంచామృతంతో ఘనంగా అభిషేకాలు జరుపబడునని, భక్తులు అభిషేకాలు, అర్చనలు, కళ్యాణ మహోత్సవాలలో పాల్గొని శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి కృపకు ప్రాప్తులు కాగలరని అర్చకులు కోరారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## అంబరానంటిన దీపావళి సంబురాలు

మహబూబాబాద్, నవంబర్1 (ప్రభాతవార్త):



జిల్లా కేంద్రంలో దీపావళి పర్వదినాన్ని పురష్కరించుకొని గురువారం చిన్న, పెద్దాతేడా లేకుండా కలిసి పండుగను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా ఉదయాన్నే మహిళలు తలంటు స్నానాలు ఆచరించి ఇంట్లో తులసికోటలో తులసిపూజలు, దీపారాధనలు చేసి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు ఇంటిముంగిర రంగవల్లి వేసి దీపాలతో ఘనంగా అలంకరించారు. పిల్లలు, యువతలు ప్రజలందరు టపాసులు పేల్చి సంబురాలు చేశారు. వ్యాపార దుకాణాలలో రంగురంగుల దీపాలను వెలిగించి వ్యాపారస్తులు వేదపండితులతో లక్ష్మీ పూజలు నిర్వహించి అంతా చల్లంగా ఉండాలని వ్యాపారాలు సాఫీగా సాగాలని కోరుకొని స్వీట్లు పంచిపెట్టారు. పట్టణంలో దీపకాంతులతో విరాజిల్లింది. ఈకార్యక్రమవేత్త కుడికల రమేష్ సతిమణి, కూతురు టపాసులు, క్రాకర్స్ కాల్చి పండుగను ఘనంగా నిర్వహించుకొని సంబురాలు చేశారు.

## ఓటుహక్కుకు ధరఖాస్తులు చేసుకోవాలి

మహబూబాబాద్, నవంబర్1 (ప్రభాతవార్త):




18సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ప్రతి ఒక్కరు ఓటుహక్కు కోసం ధరఖాస్తులు చేసుకోవాలని అడిషనల్ డిఆర్‌డిఓ టి. శాంతకుమారి అన్నారు. ఓటు అవగాహనకోసం జిల్లా కేంద్రంలోని సమైఖ్య డిగ్రీకళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఓటరు అవగాహన సదస్సులో ఆమే ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిందని ఓటుహక్కు లేనివారు విధిగా ఓటు నమోదు చేసుకోవాలని, గతంలో నమోదు చేసుకున్న ఓటరు నమోదు కార్డులో ఏమైనా సవరణలు ఉంటే సవరించుకోవాలని ఆమే సూచించారు. ఓటుయొక్క ప్రాముఖ్యతను వివరించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డిటి బి.పద్మావతిదేవి, బిఎల్ఓలు నాగరాజు, జయ, కళాశాల ప్రిన్సిపాల్ కమటం రమేష్, అధ్యాపకులు సాంబయ్య, యాదగిరి, సుమన్, నరేష్, నాగయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గార్ల పోలీస్ స్టేషన్‌ను డిఎస్పి అకస్మికంగా తనిఖీ

గార్ల, అక్టోబర్1 (ప్రభాతవార్త):

వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం స్థానిక రక్షభట నిలయాన్ని డిఎస్పి ఎన్. తిరుపతిరావు అకస్మికంగా సందర్శించి తనిఖీ చేసి పోలీస్‌స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న కేసుల ఫైల్స్, రికార్డులను పరిశీలించి నేరాల వివరాలను ఎస్సై ఎన్ జీనత్‌కుమార్‌ను అడిగి తెలుసుకుని సంతృప్తం వ్యక్తం చేసి తగు సలహా, సూచనలు చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిరంతరం విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదపూర్వకంగా మెదలాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా శాంతిభద్రతలను పరిరక్షించే క్రమంలో గ్రామాల్లో పోలీస్ గస్తి పెంచాలన్నారు. ప్రశాంతవాతావరణం కోసం స్టేషన్ పరిసరాలలో మొక్కలను పెంచాలని సూచించారు. తొలుత పోలీస్‌స్టేషన్‌లో పోలీస్‌సిబ్బందితో ఆయన గౌరవవందనం స్వీకరించారు. ఈకార్యక్రమంలో గార్ల బయ్యారం సిఐ రవికుమార్, తదితరులున్నారు.



## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పారదర్శకంగా జరగాలి

**-తహసీల్దార్ ముప్ప కృష్ణ**

నల్లబెల్లి, నవంబర్ 1, (ప్రభాతవార్త



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను పారదర్శకంగా నిర్వహించాలని స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణ ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం ఎన్యూమరేటర్లకు మార్గ దర్శకాలు అనే అంశంపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఎంపిడివో జి.నర్సింహ మూర్తి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ మాట్లాడుతూ ఎన్యూమరేటర్లుగా పంచాయతీ కార్యదర్శులు, గ్రామైఖ్య సంఘాల సభ్యులు, ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లను ఎంపిక చేసి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఏవిధంగా నిర్వహించాలో అవగాహన కల్పించడంతో పాటు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటి కుటుంబ సర్వే చేసి అధికారి రోజుకు కేవలం 15 కుటుంబాలకు సంబంధించిన సర్వే చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సర్వే సైతం పారదర్శకంగా ఉండేవిధంగా చేయాలని సూచించిన కాలంలో పొందుపరచాలన్నారు. సర్వే నిమిత్తం ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు మండల ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం ఎన్యూమరేటర్లకు సర్వేకు సంబంధించిన సామాగ్రిని అందజేయడం జరిగిందన్నారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామైఖ్య సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండలంలోని సూరారం గ్రామానికి చెందిన మేకల ప్రభుదాస్ అనే వ్యక్తి ఏప్రిల్ 15న తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ మేరకు ఎల్కతుర్తి పోలీసులకు ఫిర్యాదు చేయగా సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్(సీఈఐఆర్) సిస్టమ్ ద్వారా మొబైల్‌ను గుర్తించి, బాధితుడికి శుక్రవారం అప్పగించినట్లు ఎస్సై గోదరి రాజ్ కుమార్ వారితో పాటు కానిస్టేబుల్ కే.స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# సేవ్ షేవ్ భద్రాద్రి

## సేవ్ భద్రాద్రి చేతివాటంపై సర్వత్రా విమర్శలు

సేవ పేరుతో... వ్యక్తిగత ఆర్భాటాలు
ఆదుకుంటారని సహకరిస్తే ...
దాచుకున్నారా ?
సొమ్మొకరిది.. సోకొకరిది
దాతల సొమ్ముతో... సొంత వ్యాపార
కార్యకలాపాలా..?
వరద బాధితుల పేరుతో వసూళ్లు
అభాగ్యుల దరిచేరని దాతల సాయం
జనం సొమ్ముతో సొంత డప్పు
మల్టీపర్పస్ బిల్డింగ్ పేరుతో మరో నాటకం
సొంత నిధులతో నిర్మిస్తున్నట్లుగా బిల్డప్
నిర్మాణ పనుల జాప్యం వెనుక కారణమేమిటి
సేవ్ భద్రాద్రి చేతివాటంపై సర్వత్రా విమర్శలు






భద్రాచలం, ప్రభాతవార్త :
దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రిలో నివసించే ప్రజల హృదయాలలో ఆధ్యాత్మికం ... సేవా దృక్పథం అనువణువునా కలిగి ఉంటారు. దేశంలో ఎక్కడ ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలుసంభవించినా అక్కడి బాధితులకు తమ వంతు ఆపన్నహస్తం అందించడంలో ముందుంటారు. మానవ సమాజానికి ఆదర్శమూర్తి అయిన శ్రీరామచంద్రుడు నడయాడిన నేలలో నివసించే ప్రతి ఒక్కరూ సేవాదృక్పథంతో కలిగి ఉంటారు. అటువంటి ప్రదేశంలో నివసించే మంచి మనస్సు ఉన్న ప్రజల నుండి అనేక సార్లు అనేకమంది స్వచ్ఛంద సంఘ సేవకులు విరాళాలు సేకరించి ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన ప్రజలకు అవసరమయ్యే బట్టలు, నిత్యావసరాలు, వంట సామాగ్రి వంటి వాటిని అక్కడి ప్రజల అవసరాల రీత్యా చేయూత అందించేవారు. ఇట్టి ప్రజల మనోభావాలను ఆసరాగా తీసుకుని 2022 మూడవ త్రైమాసికంగా భద్రాచలంలో "సేవ్ భద్రాద్రి" పేరుతో ఒక కమిటీ ఏర్పాటు చేసుకుని ఆ కమిటీకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించారు. ఇట్టి కమిటీ ద్వారా పట్టణంలో ప్రముఖులుగా పేరున్న కొంతమంది భద్రాద్రిలో నిత్యం సంబవించే ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయే కుటుంబాలను ఆదుకోవాలని, వారికి ఆపన్నహస్తంగా నిలబడాలని ఒక ధృడమైన సంకల్పంతో విశాల హృదయం కలిగిన భద్రాద్రి, సారపాక మరియు ప్రముఖుల పరిచయాలు ఉన్న ఇతర ప్రదేశాల నుంచి సేవ్ భద్రాద్రి ఆశయాల గురించి తెలియజేస్తూ సుమారు రూ.36లక్షలు విరాళాలు సేకరించారు. తదనుగుణంగా మరొక సంవత్సరం కాలం తరువాత మరొక రూ.4లక్షలు విరాళాలు సమకూరాయి. అంటే సుమారు సేవ్ భద్రాద్రి కమిటీ వారి వద్ద ప్రజల నుంచి సేకరించిన సుమారు రూ.40లక్షలు నగదు ఉన్నట్లుగా కమిటీ సభ్యులే పత్రిక సమావేశాల ద్వారా తెలియజేసిన దాఖలాలు కలవు. అయితే ఈ విధంగా సేకరించిన విరాళాలను సొంత అవసరాలకు వాడుకుంటూ భద్రాద్రిలో దాతల ద్వారా వసూలు చేసిన నిధులకు షేవ్ చేసినట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి.

### -సేవ పేరుతో ... వ్యక్తిగత ఆర్భాటాలు

భద్రాచలం పట్టణంలో ఎక్కడ ఏ కార్యక్రమం జరిగినా అక్కడ మేమున్నాం ... అంటూ వాలిపోయే పెద్ద మనుషులు సేవ పేరుతో వ్యక్తిగత ఆర్భాటాలకు పోతున్నారని బహిరంగంగా ప్రజాసంఘాలు విమర్శిస్తున్నాయి. ఉదాహరణకు సుమారు 5 సంవత్సరాల క్రితం కేరళ రాష్ట్రంలో సంబవించిన ప్రకృతి వైపరీత్యాలకు భద్రాచలం నుంచి భారీ స్థాయిలో బట్టలు, వంట సామాగ్రి, నగదు రూపంలో విరాళాలు సేకరించి బాధితులను ఆదుకోవడంలో భద్రాద్రి వాసులు దేశానికి ఆదర్శమని నిరూపించుకున్నారు. అప్పటి కేరళ ముఖ్యమంత్రి పినరైకు రూ.25లక్షలు నగదును విరాళంగా ఇక్కడి నుంచి వెళ్ళిన దాతలు అందజేశారు. అప్పటి నుంచి భద్రాచలం వాసులు ఎక్కడ ఏ విపత్కర పరిస్థితులు సంబవించిన మానవ సేవనే మాధవ సేవగా భావించి విరాళాలు భారీ స్థాయిలో ఇస్తూనే ఉన్నారు. ఇది కాలక్రమేణా విరాళాలు సేకరించిన స్వచ్ఛంద సేవా సంఘం నాయకులు మానవ సేవ కాస్తా వ్యక్తిగత ఆర్భాట సేవగా మారుతూ వచ్చింది. 2022 గోదావరి వరదలు ఏజెన్సీ ప్రాంతంలో కనివినీ ఎరుగని రీతిలో ముంపుకు గురి చేస్తూ అనేక గృహాలతో పాటు గ్రామాలతో జలమయం అయ్యాయి. కట్టుబట్టలతో కన్నీటి పర్యంతమై ఎవరైనా దాతలు మమ్మల్ని ఆదుకోపోతారా అని అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని ఏజెన్సీలోని అనేక గిరిజన గ్రామాల ప్రజలు ఎదురుచూశారు. కానీ ఎక్కడో కేరళలో ప్రకృతి విలయతాండవం చేస్తే మేమున్నామంటూ ఆపన్నహస్తం అందించిన సంఘ సేవకులు సేవ్ భద్రాద్రి పేరుతో వసూలు చేసిన సుమారు రూ.40లక్షల నిధులను దగ్గర ఉంచుకుని ఏ ఒక్క గిరిజన గ్రామానికి కానీ, పట్టణంలో ముంపు కాలనీ ప్రజలకు కానీ చేయూత అందించిన దాఖలాలు లేవు. దీనితో పట్టణ ప్రజలు, పలు స్వచ్ఛంద సంఘాలు,





ప్రజాసంఘాలు బహిరంగంగానే సేవ్ భద్రాద్రి సంస్థ వ్యక్తి ఆర్భాటాలకే తప్ప ప్రజా సేవకు నిధులు వినియోగించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తతంగం అంతా గ్రహించిన పట్టణ ప్రజలు ఎవరి మెప్పు కోసం విరాళాలు ఇస్తున్నాం ... మన విరాళాలతో ఎవరు ప్రచార ఆర్భాటాలు చేస్తున్నారని తమకు తామే ప్రశ్నించుకుంటూ ఇకపై ఇటువంటి వారికి దూరంగా ఉండాలనే ఆలోచన చాలా మందిలో కలిగిందని సమాచారం.

### -దాతల సొమ్ముతో ... సొంత వ్యాపార కార్యకలాపాలా ..?

సేవ పేరుతో విరాళాలు అడిగితే వరదలకు నష్టపోయిన బాధితులను ఆదుకుంటారని సహకరిస్తే ... సేకరించిన నిధులను దాచుకుంటారా అని విరాళాలు ఇచ్చిన ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. మరికొంతమంది ఇట్టి సేకరించిన నిధులతో కమిటీలోని ఒక వ్యక్తి చిట్‌ఫండ్, వడ్డీ వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తున్నాడని బహిరంగంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సేవ్ భద్రాద్రి పేరుతో పట్టణ ప్రముఖులుగా పేరొందిన వ్యక్తులు ఒక రిజిష్టర్ సంస్థను స్థాపించి ఉన్నతమైన ఆశయాలతో బాధితులకు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. మరి ఇంత ఉన్నత ఆశయాలతో స్థాపించిన సంస్థ ఆచరణలో అనేక ఆరోపణలను మూటగట్టుకుంటుంది. ఇంత వరకు సంస్థ ద్వారా వసూలు చేసిన సుమారు రూ.40లక్షలు నగదు ఎక్కడ ఉన్నాయి ...? ఎవరి వద్ద ఉన్నాయి ..? ఆ నగదును ఇప్పటి వరకు దేనికి ఉపయోగిస్తున్నారు ..? అనే అనేక అను మానాలు ప్రజల్లో వ్యక్తమ వుతున్నాయి. నేటికి ఈ సం స్థకు బ్యాంకు ఖాతా తెరవలేదనే ఆరోపణలు సైతం లేకపోలేదు. విరాళాలుగా సేకరించిన నగదును వరద బాధితులకు ఎలాగో ఖర్చు చేయలేదు కనీసం బ్యాంకు ఖాతా తెరిచి బ్యాంకు ఖాతాలో వేసినా మూడు సంవత్సరాల కాలంలో బ్యాంకు వడ్డీ ప్రకారం రూ.40 లక్షలకు, మరో రూ.10లక్షల వరకు వడ్డీ వచ్చేదని, ఇది కమిటీలో ఎవరి స్వలాభం కోసం, ఎవరి అభివృద్ధి కోసం ఇన్ని రోజులు ఉపయోగించారో సమాధానం చెప్పాలని కమిటీలోని కొంతమంది సభ్యులతో పాటు, ప్రజాసంఘాలు నిలదీస్తున్నాయి. ప్రజల నుంచి సేకరించిన విరాళాలతో భద్రాద్రికి ఏదో గొప్ప చేసి వెలగబెడుతున్నామని వ్యక్తిగత ఆర్భాటాలు పోతున్న కమిటీలోని కొంతమంది సభ్యులు దీనికి సమాధానం చెప్పాలని మహిళా సంఘాలు నిలదీస్తున్నాయి.

### -మల్టీపర్పస్ పేరుతో వ్యక్తిగత అగ్రిమెంట్

ఆగష్టు నెలలో సేవ్ భద్రాద్రి కమిటీ పేరుతో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి సేవ్ భద్రాద్రి సేకరించిన నిధులతో వరద బాధితులకు, వరదలను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి వచ్చే సిబ్బందికి తాత్కాలిక నివాసం కొరకు వక్కా భవనాలు నిర్మిస్తున్నామని తెలియజేశారు. అతి కొద్ది రోజుల్లోనే తూచ్ ... వరద బాధితుల కొరకు కాదు .. పట్టణ ప్రజల వివాహాలు, శుభకార్యాలు, కల్చరల్ కార్యక్రమాల కొరకు (మల్టీపర్పస్) వక్కా భవనాలతో పాటు మరుగుదొడ్లు, త్రాగునీటికు సంబంధించిన పూర్తి సౌకర్యాలతో నిర్మాణాలు చేపడుతున్నామని ప్రకటనలు చేశారు. ఇట్టి మల్టీపర్పస్‌కు సంబంధించిన భవన నిర్మాణాలకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధీనంలో ఉన్న అభయ ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణంలో నిర్మించడానికి దేవస్థాన కమీషనర్ హనుమంతరావుతో అగ్రిమెంట్ చేసుకున్నారు. కానీ అసలు విషయం ఏమిటంటే ఆర్సీఎఫ్ : ఆర్సీ.ఎన్‌వో. ఏ4/644/2024, తేది.15.03.2024 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎండోమెంట్ డిపార్టుమెంట్ వరంగల్ జోన్ వారితో చేసుకున్న అగ్రిమెంట్ కాపీలో కొన్ని నగ్న సత్యాలు ప్రభాతవార్త భద్రాద్రి ప్రజలకు తెలియజేస్తుంది.

"సేవ్ భద్రాద్రి కమిటీ ఛైర్మన్ పాకాల దుర్గాప్రసాద్ అనే దాత దేవాదాయ శాఖ నియమ నిబంధనలకు లోబడి ఆలయ నిధులు ఖర్చు చేయకుండా దాతల పథకం కింద దాత యొక్క వ్యక్తిగత నిధులతో మాత్రమే ఆంజనేయస్వామి ఆలయంలో కళ్యాణమండపం, బాత్‌రూంలు, మరుగుదొడ్లు, ఇంటి నిర్మాణ పనులను పూర్తి చేసి అప్పజెప్పుతానని, ఎటువంటి సంస్థల నుంచి కానీ, ఇతరుల నుంచి కానీ నిధులు వసూలు చేయనని, బేషరతుగా 9 నెలల కాలవ్యవధిలో నిర్మాణాలు పూర్తి చేసి అప్పజెప్పుతానని, అట్టి ఆస్తిపై తమకు ఎటువంటి హక్కు లేదని అగ్రిమెంట్ చేసుకున్నారు." కానీ వ్యక్తిగత నిధులతో నిర్మిస్తానని అగ్రిమెంట్ చేసుకుని సేవ్ భద్రాద్రి పేరుతో వసూలు నిధులతో కళ్యాణమండపాన్ని నిర్మించడం ఏంటని ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

### -నిర్మాణ పనుల జాప్యం వెనుక కారణమేమిటి

భద్రాద్రిలో ప్రజల ముంగిట మరో అద్భుతం ఆవిష్కృతం అవుతుందని సేవ్ భద్రాద్రి అంటేనే సేవ దృక్పథం కలిగిన సంస్థ అని చెప్పుకు వచ్చే పెద్దలు దానికి తగ్గట్టుగానే తేది.28.08.2024న ఉదయం 8.06 గంటలకు స్థానిక ఎమ్మెల్యే సమక్షంలో మల్టీపర్పస్ భవన నిర్మాణానికి అభయాంజనేయ దేవాలయం ప్రాంగణంలో శంకుస్థాపన నిర్వహిస్తున్నామని, పట్టణ ప్రముఖులు, పాత్రికేయులు, తదితరులు తప్పనిసరిగా హాజరు కావాలని ప్రచారాలు చేశారు. కానీ స్థానిక ఎమ్మెల్యే రాకముందే సంస్థ పెద్దలు పూజా కార్యక్రమాలు నిర్వహించడంపై అనేక విమర్శలు విల్లువెత్తాయి. నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసి రెండు నెలలు పూర్తి అయినా నేటికి శంకుస్థాపన చేసిన ప్రదేశంలో ఒక్క ఇటుక కూడా పెట్టలేదంటే కారణం ఏమిటని దాతలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఎండోమెంట్ కమీషనర్ హనుమంతరావుతో 9 నెలల్లో నిర్మాణాలు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి అందజేస్తామని అగ్రిమెంట్ చేసుకున్న పుణ్యకాలంలో ఇప్పటికే రెండు నెలలు గడిచిపోయింది. మిగిలిన 7 నెలల కాలంలో ఈ నిర్మాణం పూర్తి అవుతుందా ..? లేక ఆర్భాటాలతోనే శంకుస్థాపన గొయ్యిగానే మిగిలిపోతుందా అని దాతలు ఆరోపణలు చేస్తున్నారు. అయితే సేవ్ భద్రాద్రి నిధులు ఈ నిర్మాణాలకు వెచ్చించడానికి వీలు లేదని ఛైర్మన్ వ్యక్తిగత నగదుతో నిర్మిస్తానని దేవస్థానం అధికారులతో అగ్రిమెంట్ చేసుకున్నాడని, ఇందులో ఎటువంటి దాతల విరాళాలతో నిర్మాణం చేయరాదని నిబంధనలో స్పష్టంగా పేర్కొని ఉండడం చేత కమిటీ సభ్యులు కొంతమంది నిలదీస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా సేవ్ భద్రాద్రి నిధులు కూడా కమిటీలో ఒక సభ్యుడి వద్ద ఇరుక్కుపోయాయని, తాను నిధులను తిరిగి ఇవ్వడానికి జాప్యం చేస్తున్నాడనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి.

# బిల్లులు స్వాహా చేసిన స్థానిక ప్రజా ప్రతినిధి పై చర్యలు తీసుకోవాలి

### మాజీ ఎంపిటిసి మోకాళ్ళ సంతోష రాణి

*కొత్తగూడ, నవంబర్ 01, ప్రభాతవార్త :*

కొత్తగూడ మండలంలో వేలుబేల్లి గ్రామపంచాయతీలో సీసీ రోడ్లు పోయకుండా బిల్లులు స్వాహా చేసిన స్థానిక కాంగ్రెస్ ప్రజా ప్రతినిధి మిద మండల అధికారులు తన మీద విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ గ్రామ కమిటీ, మాజీ ఎంపిటీసి మోకళ్ళ వెంకటేష్ సంతోష రాణి ఆ పార్టీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ గురువారం వెలుబెల్లి గ్రామంలో సిసి రోడ్లు ఏ వీధుల పోశారో ఆ వీధి ప్రజలను అడగగా కశనబోయిన యాకయ్య ఇంటి వద్ద నుండి కాట వెంకన్న ఇంటి వరకు సిసి రోడ్డు మంజూరు కాగా పోయకుండానే రోడ్డు పోసినట్టు బిల్లు చేసి బిల్లు కాజేశారన్నారు. కోక్కు సాంబయ్య ఇంటి వద్ద నుండి గిరిజనుల ఆరాధ్యదైవం పడిగలమ్మ గుడి వరకు సిసిరోడ్డు మంజూరు చేసి బిల్లు కాజేశారు. అని అంతేకాకుండా గ్రామ ప్రజల ఆరోపణ గ్రామంలో మొక్కలు నాటే అటువంటి



దాంట్లో కాంగ్రెస్ నాయకుల మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటారని గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్, డిపిఓ గారిని వేడుకుంటున్నారు. వేలుబెల్లి టిఆర్ఎస్ గ్రామ కమిటీ మోకాళ్ళ సంతోష రాణి వెంకటేష్ ఎక్స్ ఎంపిటిసి కొనుకటి చిన్న సంపత్ డిమాండ్ చేశారు.

# కోలల కోలాహలం-నరకాసుర వధ

### ఘనంగా దీపావళి వేడుకలు

*గూడూరు, నవంబర్ 1, ప్రభాతవార్త*

మండలంలో రెండు రోజుల పాటు దీపావళి పర్వదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చీకటి వెలుగుల రంగేళి...అలరించే దీపావళి అన్న చందంగా ప్రతి గడపకు దీపాల దొంతరలు కనువిందు చేసాయి. బాణాసంచా సంబురాలు సందడి చేసాయి. దీపావళి పండుగను పురస్కరించుకొని వెనకటి రోజుల్లో కనిపించిన కోలల సందడి క్రమంగా కనుమరుగవుతున్న క్రమంలో గూడూరులో ఈ సారి ఆలోటును కూడా భర్తీ చేసారు. ఈమేరకు కొంతమంది రాజకీయ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక యువకులతో కలిసి పట్టణంలోని ప్రధాన రహదారిపై గురువారం రాత్రి కోలలతో ఊరేగింపు నిర్వహించి ఒకప్పటి సందడిని గుర్తు చేసారు. అదే రాత్రి పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో అక్కడి సత్యమాంబ యూత్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నరకాసుర వధ వేడుక కూడా ఈ ప్రాంత వాసులకు కనువిందు చేసింది. శ్రీకృష్ణ సత్యభామలు లోక కంఠకుడైన రాక్షసుడు నరకాసరుడితో సలిపిన భీకరపోరులో సాధించిన



విజయానికి చిహ్నంగా జరుపుకునే దీపావళి వేడుకల్లో భాగంగా ఈ నరకాసరు వధ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో మిరుమిట్లు గొలిపే బాణాసంచా వెలుగులు, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం నరకాసురుడి కటౌట్‌ను అతిథుల చేతుల మీదుగా బాణాసంచాతో పేల్చివేసారు. అదేవిధంగా ఆనవాయితీ ఉన్న వారు తమతమ గృహాల్లో శక్రవారం దీపావళి నోములు నోచుకున్నారు. మండలంలోని గ్రామగ్రామాన దీపావళి పర్వదిన వేడుకలతో వెలుగుల జిలుగులు ఆవరించాయి.

# కోరుకొండపల్లి గ్రామంలో పంట క్షేత్రాల సందర్శన

*కేసముద్రం, నవంబర్ 1, ప్రభాతవార్త*

మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో సాగు చేస్తున్న పంట క్షేత్రాలను డివిజన్ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు శుక్రవారం సందర్శించారు. వర్షాకాలం 2024 పంటల సాగు పునఃపరిశీలనలో భాగంగా పంట క్షేత్రాలను సందర్శించి రైతులకు పలు సూచనలు, సలహాలు జారీ చేసారు. వివిధ పంటల్లో ఆశిస్తున్న తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సి న జాగ్రత్తలు, పురుగుమందుల వాడకం గురించి వివరించారు. ఈ సంవత్స రం ప్రభుత్వం సన్న ధాన్యానికి బోనస్ చెల్లిస్తున్నందున హార్వెస్టర్‌తో కటింగ్ చేసే సమయంలో దాని వేగం 18-20 ఆర్‌పిఎం ఉండే విధంగా చూసుకొని కటింగ్ చేయించాలన్నారు. దీని వల్ల ధాన్యం గింజలు ధ్వంసం కాకుండా ఉంటాయన్నారు. కోత తర్వాత ధాన్యంలో ఎలాంటి మట్టి పెల్లలు లేకుండా జాగ్రత్తపడి ధాన్యాన్ని పంట క్షేత్రాల్లోనే ఆరబెట్టుకొని నిర్థిష్ట తేమశాతం ఉండేలా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని కోరారు. రైతులు



తమ బ్యాంకు అకౌంట్లకు ఆధార్ లింక్ చేసుకోవాలని కోరారు. అనంతరం స్థానిక పిఎసిఎస్ కౌంటర్‌ను సందర్శించి గోదామును తనిఖీ చేసారు. రికార్డులు పరిశీలించారు. ప్రతి డీలరు ఎరువుల అమ్మకం సమయంలో ప్రభుత్వ మార్గదర్శకాలను, నిబంధనలను విధిగా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వెంకన్న, ఎఇఓ రవివర్మ పాల్గొన్నారు.

# జాతీయ సెమినార్‌ను జయప్రదం చేయాలి

*కేసముద్రం, నవంబర్ 1, ప్రభాతవార్త*



కమ్యూనిస్టు కోఆర్డినేషన్ సమావేశ ాల్లో భాగంగా ఈనెల 7న హైదరాబాద్‌లోని సుంద ర య్య భవన్‌లో నిర్వహించే జాతీయ సెమినార్‌కు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయా లని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సెమినార్ వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ విప్లవ వార్షికోత్స వం సందర్భంగా ఈనెల 5 నుండి మూడు రోజుల పాటు ఎంసి పిఐయు, ఆర్‌ఎంపిఐల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పడిన కమ్యూనిస్టు కోఆర్డినేషన్ సమావేశాలు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ సందర్భంగా ఈనెల 7న 'ప్రస్తుత రాజకీయ పరిస్థితులు-మతోన్మాద ఫాసిస్టు కార్పోరేట్ శక్తుల ప్రమాదం-వామపక్ష కమ్యూనిసఘ్టు శక్తుల కర్తవ్యం' అనే అంశంపై జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సెమినార్‌ను విజయవంతం చేసేందుకు వామపక్ష మేధావులు, ప్రజాతంత్రవాదులు, విద్యావంతులు, విద్యార్థి, రైతు, కార్మిక సంఘాలతో సహా సకల వర్గాలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీతారాములు, దారావత్ రమేష్, రాజు పాల్గొన్నారు.

# ఆదర్శరైతు వ్యవస్థను కొనసాగించాలి

*కేసముద్రం, నవంబర్ 1, ప్రభాతవార్త*

రాష్ట్రంలో ఆదర్శరైతు వ్యవస్థను తిరిగి కొనసాగించాలని, ప్రభుత్వం రైతులకు అండగా నిలవాలని ఆదర్శ రైతు కమిటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తండ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేసారు. మండలంలోని ఆదర్శ రైతులతో స్థానిక రైతువేదిక భవనంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి సిఎంగా కొనసాగిన సమయంలో వ్యవసాయ రంగంలో రైతులకు చేదోడువాదోడుగా ఉంటూ సలహాలు సూచనలు అందించేందు నిర్వహించిన ఆదర్శరైతు వ్యవస్థలో ఆదర్శరైతులుగా కొనసాగిన వారంతా గ్రామస్థాయిలో ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. ఆదర్శరైతుల సేవలను గుర్తిస్తూ అప్పటి ప్రభుత్వం నెలకు రూ.1000 చొప్పున పారితోషికం కూడా చెల్లించిందన్నారు. కాగా గత తొమ్మిదేళ్ల పాలనలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఆదర్శ రైతులను గుర్తించకుండా పక్కకు పెట్టిందని వాపోయారు. ప్రస్తుత ప్రభుత్వం ఆదర్శరైతు వ్యవస్థను పునఃప్రారంభించి వ్యవసాయ రంగ పటిష్టతకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి కేసముద్రం మండల ఆదర్శరైతుల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఉమ్మగాని ప్రభాకర్‌గౌడ్, బండి వీరభద్రయ్య, ఉపాధ్యక్షుడిగా బానోతు రూప్‌సింగ్, సహాయ కార్యదర్శిగా దాసరి యాకయ్య, కాషాధికారిగా వాంకుడోతు సర్వన్, సలహాదారులుగా గంజి రాజేందర్‌రెడ్డి, మలిశెట్టి భాగ్యమ్మ, నలమాస సాయిలుతో పాటు కార్యవర్గ సభ్యులుగా బండారు యాకన్న, కొమ్ము యాకయ్య, రూపిరెడ్డి కళావతి, బానోతు అమ్మిలాల్‌ను ఎన్నుకున్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# పంచాయతి కార్మికుడి కుటుంబానికి సాయం

*గూడూరు, నవంబర్ 1, ప్రభాతవార్త*



పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన గూడూరు గ్రామపంచాయతి కార్మికుడు మీరాసాబ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామిల ఆధ్వర్యంలో గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు రూ.20 వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి ఎండి కాసిం, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండి యాకుబ్‌పాషా, కన్నబోయిన వెంకన్న, పెసరి శివ తదితరులు పాల్గొన్నారు.

# హంతకులను కఠినంగా శిక్షించాలి

*గూడూరు, నవంబర్ 1, ప్రభాతవార్త*



జిల్లాలోని గార్ల మండలం సీతంపేటకు చెందిన ఆదివాసి గుమ్మడి మహేష్‌ను దారుణంగా హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు తాటి సుధాకర్ డిమాండ్ చేసారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా ఈ హత్య కేసు విచారణ జరిపి కఠిన శిక్ష పడేలా చూడాలన్నారు. మహేష్ హత్యకు సంబంధించి అనేక అనుమానాలున్నాయని, ఈ సంఘటనలో దోషులందరినీ పూర్తిస్థాయిలో విచారించాలని కోరారు. జిల్లా పోలీస్ యంత్రాంగం తగిన రీతిలో స్పందించి ఈ కేసులో న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి మండల అధ్యక్షుడు దారం సాంబరాజు, పూనెం జనార్థన్, దారం నరేష్ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

*కేసముద్రం, నవంబర్ 1, ప్రభాతవార్త*



కేసముద్రం కాంగ్రెస్‌పార్టీ పట్టణశాఖ అధ్యక్షుడు చెడుపల్లి ఎలేందర్ తండ్రి ఇద్దయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను గోపా డివిజన్ అధ్యక్షుడు, సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్యగౌడ్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఇద్దయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రవి, కళాధర్, ప్రశాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

# సర్వేను పకడ్భంధీగా నిర్వహించాలి

## -హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

*ప్రభాతవార్త- సుబేదారి:*

రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం సామాజిక ఆర్థిక విద్య ఉపాధి, రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను పకడ్బంధీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఎన్యూమరేటర్లను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కాజీపేట మండల పరిధిలోని చైతన్యపురి కాలనీ, హసన్‌పర్తి మండలం జయగిరి గ్రామంలో కొనసాగుతున్న సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే కొనసాగుతున్న విధానాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే గురించిన వివరాలు అధికారులతో పాటు ఎన్యుమరేటర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్వే ఏ విధంగా చేపడుతున్నారని అధికారులను ఎన్యుమ రేటర్లను అడిగి తెలుసుకున్నారు. సర్వే అనంతరం ఇంటికి అతికిస్తున్న స్టిక్కర్ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి ఇంటిని సర్వే చేయాలని అధికారులను ఎన్యుమరేటర్లను ఆదేశించారు. ఎన్యుమరేషన్ బ్లాక్ ప్రకారం సర్వే నిర్వహించాలన్నారు. మాస్టర్ మ్యాపు ప్రకారం ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రతి ఇంటికి సంబంధించిన అన్ని వివరాలను ఎన్యుమరేటర్లు నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేషన్ బ్లాక్‌లలో ఎన్నెన్ని ఇండ్లు ఉన్నాయో సరిగా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం సర్వేలో అన్ని వివరాలను కూడా జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కాజీపేట మున్సిపల్ డిప్యూటి కమీషనర్ రవీందర్, తహసీల్దార్ బావ్‌సింగ్, హసన్‌పర్తి తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపిడివో ప్రవీణ్, ఇతర అధికారులతో పాటు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.



# ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలి

## ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వేయాలి

## ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

*ములుగు / ఏటూరునాగారం, నవంబర్ 1, ప్రభాతవార్త :*

ఎన్యుమరేషన్ బ్లాక్ లో ఇళ్ల జాబితా తయారీ పకడ్డందీగా చేపట్టాలనీ, ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. నూగురు, వెంకటాపురం మండలంలోని బొల్లారం, నూగురు, చొక్కాల గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6వ తేదీ నుండి చేపట్టే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే లో భాగంగా హౌస్ లిస్టింగ్ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతర, ఏటురునాగారం మండలంలోని ముళ్లకట్ట గ్రామంలో హౌస్ లిస్టింగ్ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఎన్యూమరేషన్ బ్లాక్ లో ఒక్క ఇల్లు కూడా వదిలి వేయకుండా ఇళ్ల జాబితా తయారీ పకడ్డందీగా చేపట్టాలని, ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వేయాలని అధికారులను సూచించారు. హౌస్ లిస్టింగ్ చేయు సమయం లో ఇంటి యజమాని పేరు, ఫోన్ నెంబర్ నమోదు చేసుకోవాలని తెలిపారు. మండల అభివృద్ధి అధికారులు, మండల తహసీల్దార్‌లు, ఎంపీఓలు, స్పెషలాఫీసర్‌లు, కార్యదర్శులతో ఎన్యు మరేటర్స్ సూపర్‌వైజర్‌లు సమన్వయం చేసుకొని ఏ రోజు ఏ గ్రామం నం దు, ఏ వార్డు నందు హౌస్ లిస్టింగ్ జరుగుతుందో దానికి సంబంధించిన వివరాలు ప్రజలందరికీ ముందస్తుగా తెలియజేయాలని సూచించారు. శని వారం, ఆదివారం రెండు రోజుల్లో హౌస్ లిస్టింగ్ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేయడం, ప్రతి ఇంటికి సంబంధించిన వివరాలు తీసుకోవడం చేయాలని తెలిపారు. జిల్లా ప్రజలందరూ వారి వారి ఇంటి వద్ద ఉండాలని కలెక్టర్ కోరారు.



# అత్యంత శక్తివంతమైన మహిళ ఇందిరాగాంధీ

## -భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## -రేగొండలో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

*రేగొండ, నవంబర్ 1, ప్రభాతవార్త*

దేశంలో అత్యంత శక్తివంతమైన మహిళ ఇందిరా గాంధీ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 40వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన దర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ సమీపంలో భూపాలపల్లి ప్రధాన రహదారి పక్కన ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి ఆశయాలను కొనసాగించి బడుగు, బలహీన వర్గాల కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మన దేశ కీర్తిని ప్రపంచ నలుమూలలా చాటిచెప్పిన గొప్ప మహిళ ఇందిరాగాంధీ అని అన్నారు. వారి రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని శక్తివంతమైన నాయకురాలిగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ఇందిరాగాంధీ దేశానికి అందించిన నిరూపమాన సేవలు నాటితరం నాయకులకే కాదు నేటి తరం నాయకులకు సైతం స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశానికి ఆమె అందించిన సేవలు ఘనమైనవన్నారు. అనంతరం పేదలకు పండ్లు స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి పున్నం లక్ష్మీ-రవి, భూపాలపల్లి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మనన గుటోజు కిష్టయ్య, డైరెక్టర్ బొమ్మకంటి రవి, డిసిసి ఉపాధ్యక్షుడు సూరం రవీందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనీయర్ నాయకులు మోడం ఉమేష్ గౌడ్, మైసా భిక్షపతి, పట్టెం శంకర్, కేసిరెడ్డి ప్రతాపరెడ్డి, చల్లగురుగుల సుదర్శన్, జోరు సుదర్శన్, వైనాల ప్రభాకర్, నిమ్మల వజీఏందర్, పొనుగోటి వీరబ్రహ్మం, గంగుల రమణా రెడ్డి, పాతపెల్లి సంతోష్, ఒడ్డలా రాజు, దుగ్యాల రాజేశ్వరావు, మటికే సంతోష్, గంజి రజనీకాంత్, జూపాక రమేష్, లెంకలపల్లి రవి, సందెల మధూకర్, సందెల రాంబాబు, రవీందర్, అశోక్, వావిలాల రమేష్, పత్తి తిరుపతి, కనుగుల తిరుపతి, యూత్ నాయకులు పున్నం ప్రవీణ్, ముదురుకోళ్ల తరుణ్, అచ్చ దేవేందర్, కోయిల కార్తీక్, పాల్గొన్నారు.



# సమగ్ర సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

*దుగ్గొండి, నవంబర్ 1, ప్రభాతవార్త*

ఇంటింటి కుటుంబ సర్వేను పాదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యశారదదేవి ఎనిమినేటర్లను ఆదేశించారు. ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం ఎన్యూమరేటర్లకు మార్గ దర్శకాలు అనే అంశంపై ఒక్కరోజు



శిక్షణ కార్యక్రమం ఎంపిడివో అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఎన్యూమరేటర్లుగా పంచాయతీ కార్యదర్శులు, గ్రామైఖ్య సంఘాల సభ్యులు, ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లను ఎంపిక చేసి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఏవిధంగా నిర్వహించాలో అవగాహన కల్పించడంతో పాటు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటి కుటుంబ సర్వే చేసి అధికారి రోజుకు కేవలం 15 కుటుంబాలకు సంబందించిన సర్వే చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సర్వే సైతం పారదర్శకంగా ఉండేవిధంగా చేయాలని సూచించిన కాలంలో పొందుపరచాలన్నారు. సర్వే నిమిత్తం ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు మండల ప్రజలు సహకరించి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

*పరకాల, ప్రభాతవార్త, నవంబరు 01:*

గ్రామాల అబివృద్ధి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం దామెర మండల కేంద్రంలోని సింగరాజుపల్లి గ్రామ ఆర్ అండ్‌బీ రోడ్డు నుండి హరిశ్చంద్రనాయక్‌తండా, సింగరాజుపల్లి వరకు ఎస్‌డీఎస్‌డీఎఫ్ నిదుల నుండి రూ.3కోట్ల 4 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రేవూరి ప్రకాష్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం మూలాన వెనుకకు నెట్టబడిన గ్రామాలను కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం గుర్తించి



ప్రజలకు రోడ్డు రవాణా సౌకర్యాలు మెరుగుపర్చడం కోసం కృషి చేస్తుందన్నారు. రహదారులు బాగుంటేనే గ్రామాబివృద్ధి సాద్యమని, ప్రతి గ్రామానికి రహదారులు ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు రవాణా సౌకర్యం కల్పించేలా కృషి చేస్తానని, గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అనంతరం ల్యాదెల్ల గ్రామ సమీపంలోని శివాలయంను ఎమ్మెల్యే సందర్శించి శివాలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కులగణనపై సమీక్ష సమావేశం

*పాలకుర్తి, నవంబరు 1 ప్రభాతవార్త :*

పాల కుర్తి మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే గురించి జిల్లా పంచాయతీ అధికారి స్వరూప సమీక్ష సమావేశంలో పాల్గొని వివరించారు. ఈసందర్భంగా ముందుగా ఒక ఎన్యుమరేటర్ 150ఇండ్లు రెండురోజుల్లో రాసి పెట్టుకోవాలని, అదేవిధంగా ఈనెల 6వ తేదీ నుంచి సర్వేను టామ్ టామ్ ద్వారా అందరికి తెలియంచేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో రాములు, అధికారులు పాల్గొన్నారు.

